నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 17-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 142 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# విలీనమా! విమోచనా!




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# విద్రోహమా?



## సెప్టెంబర్ 17 మీద ఇన్ని చిక్కుముడులెందుకు?



- ఇన్ని రకాల అభిప్రాయాలెందుకు?
- ఏది నిజం ఏది అబద్ధం!
- విలీనం నిజమే నిజాం రాజప్రముఖ్ ఎలా అయ్యారు!
- విమోచనం నిజమే అయితే దొరలు, దేశ్ ముఖ్‌లు నాయకులు ఎలా అయ్యారు?
- విద్రోహం నిజమేనా అంటే నిజాం నుంచి విముక్తి జరగలేదు!
- ఒక రకంగా ఈ మూడు నిజమే!
- సెప్టెంబరు17 తో తెలంగాణలో వెట్టి చాకిరీకి విమోచనం జరిగింది.



- ఇండియన్ యూనియన్‌లో తెలంగాణ విలీనమైంది.
- తెలంగాణను మళ్ళీ నిజాం చేతిలో పెట్టడంతో విద్రోహం జరిగింది.
- ఏ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందో అదే నిజాం ఆరేళ్లపాటు గవర్నర్‌గా వున్నారు.



- విమోచనం జరిగినా లాయక్ అలీ, ఖాసిం రజ్వీలకు శిక్షలెందుకు పడలేదు.
- ఇది రెండు మతాల పంచాయతీ కాదు.
- అలా అయితే షోయబుల్లా ఖాన్ నిజాంకు వ్యతిరేకంగ కలమెత్తాడు.



- సాక్షాత్తు నిజాం సోదరుడు కూడా తెలంగాణ విముక్తి పోరాటం చేశారు.
- ముగ్దూమ్ మొహినిద్దీన్ నిజాంకు వ్యతిరేకంగా కవిత్వం రాశాడు.
- తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ హడావుడి ఎందుకు చేసింది.
- తర్వాత ఎందుకు వదిలిపెట్టింది?
- ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సెప్టెంబరు17 ను ఎందుకు జరపలేదు!
- ఇప్పుడు బిజేపి చెప్పేదానిలో నిజమెంత వుంది?
- రాజకీయ అవసరాల కోసమే తప్ప, విమోచనంపై ఎవరికీ స్పష్టత లేదు.
- అంతా అవకాశవాదం!
- గొప్పల కోసం ఆరాటం.
- చరిత్ర వక్రీకరించి రాజకీయం.

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అనేది ఎడతెగని పంచాయితీగానే మిగిలిపోయింది. ఈ రోజు తెలంగాణ విమోచనా? విద్రోహమా? లేక విలీనమా? అన్న అంశాలపై అనేక రకాలైన అభిప్రాయాలున్నాయి. అందుకే ఎవరికి నచ్చిన రీతిలో వారు సెప్టెంబర్ 17 విశ్లేషిస్తూనే వుంటారు. అయితే నిజంగా ఈ రోజును విలీనమే అందామా? అదీ సరైందే..తెలంగాణ ఒకప్పటి హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనం జరిగింది. చరిత్ర ప్రకారం ఇప్పటి తెలంగాణ అంటే ఒకప్పటి హైదరాబాద్ సంస్థానం. అందులో మరట్వాడా ప్రస్తుతం మహారాష్ట్రంలో భాగం. బీదర్ అది ఇప్పుడు కర్నాటకలో వుంది. హైదరాబాద్ సంస్థానంలో మూడు బాషలు కలిసిన ప్రాంతంగా వుండేది. మొత్తం హైదరాబాద్ సంస్థానంలో 16 జిల్లాలుండేవి. తెలంగాణకు చెందిన 8 జిల్లాలు, మరాఠకు చెందిన 4 జిల్లాలు, కర్నాటకు చెందిన 4 జిల్లాలతో కలిసి వుండేది. 1947లో దేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణ మాత్రం ఇంకా నిజాం పాలనలో మగ్గిపోతూవుండేది. అయితే నిజాం ఇండియన్ యూనియన్ వీలీనయ్యేందుకు ససేమిరా? అన్నారు. తాను స్వతంత్ర దేశంగా వుంటానని తేల్చి చెప్పారు. అవసరమైతే పాకిస్తాన్‌లో కలిపేస్తానని కూడా చెప్పుకొచ్చాడు. కాని అప్పటికే హైదరాబాద్ సంస్థానంలో దేశ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుగుతుండేవి. దాన్ని జీర్ణించుకోలేని నిజాం ప్రజలను చిత్రహింసలకు గురి చేసే ప్రయత్నాలు అనేకం చేశారు. అందులో భాగంగా తెలంగాణలో రజాకార్లను పెంచిపోషించారు. ఖాసిం రజ్వీ లాంటి వారి చేతిలో నిజాం పోలీసులను పెట్టి తెలంగాణ పల్లెల్లో శాంతి లేకుండా చేశాడు. తెలంగాణ పల్లెల్లో ఖాసిం రజ్వీ చేసిన అరచకాలు అన్నీ ఇన్నీ కావు. వీర భైరాన్‌పల్లి, కూటిగల్ గ్రామాలలో రజాకార్లు అత్యాచారాలు, హత్యలు ఒక్కసారిగా తెలంగాణ సమాజాన్ని చైతన్యం వైపు తీసుకెళ్లింది. భైరాన్‌పల్లి ఘటనను మరో జలియన్ వాలా బాగ్ సంఘటనగా గుర్తు చేసుకుంటారు. ఒక్క భైరాన్‌పల్లిలోనే ఒకే రోజు 108 మంది రైతులను కాల్చి చంపారు. మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మలు ఆడించారు. నిజాం కాలంలో వెట్టి అనేది మరింత ముదిరిపోయింది. దాంతోపాటు హిందువులను ముస్లింలలోకి మార్చేందుకు పెద్దఎత్తున కుట్రలు జరిగాయన్నది చరిత్ర చెబుతున్న సత్యం. యార్ జంగ్ నేతృత్వంలో మజ్లీస్ ఇత్తెహాదుల్ బైనుస్మలీన్ సంస్థను ఏర్పాటు చేసి, హిందువులను ముస్లింలుగా మార్చుతూవచ్చారు. నానాటికీ నిజాం అరాచకాలు తీవ్రమౌతుండడం, రైతులను వేదిస్తుండడం, మహిళలను చిత్రహింసలకు గురి చేస్తుండడంతో హైదరాబాద్‌లో రామానంద తీర్థలాంటి వారు పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టారు.

తెలంగాణ పల్లెల్లో కమ్యూనిస్టులు సాయధ పోరాటాలు చేస్తూ వచ్చారు. ఈ సాయుధ పోరాటాలు శరవేగంగా విస్తరించాయి. ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సైనిక చర్య చేపట్టింది. ఆపరేషన్ పోలో పేరుతో 1948 సెప్టెంబర్ 13 మొదలైన చర్య 17తో నిజాం లొంగిపోవడంతో పూర్తయింది. కాని నిజాం ప్రాభవం తగ్గలేదు. నైజాంను ఖైదు చేయలేదు. అసలైన తిరకాసు ఇక్కడే వుంది. రాజ్యాంగబద్ధంగా దేశం పూర్తి స్యాతంత్ర్యంలో గణతంత్ర దినోత్సవ ఆవిర్భావం వరకు ఎం.కే వెల్లోడిని ముఖ్యమంత్రిగా కొనసాగించారు. జేఎన్ చౌదరి గవర్నర్‌గా కొనసాగారు. ఎప్పుడైతే 1950 జనవరి 26లో దేశం పూర్తి గణతంత్ర దేశంగా మారిన తరుణం నుంచి రాజ్‌ప్రముఖ్‌గా నిజాంను కేంద్ర ప్రభుత్వం నియమించడంతో ఇది విద్రహమే అన్న అపవాదు వచ్చింది. అంతే కాకుండా హైదరాబాద్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసుకునేందుకు కదలిని కేంద్ర బలగాలు, నిజాం సైనికులు కలిసి, సాయుధ పోరాటం చేసేవారిపై పెద్దఎత్తున దమన కాండ జరిపారు. దాంతో హైదరాబాద్ ప్రజలు కేంద్రం నిజాంకు సహకరించిందన్న భావనతో విద్రోహ దినంగా చూస్తూ వచ్చారు. ఈ మూడు అభిప్రాయలపై వున్న చిక్కుముడులు ఎప్పుడూ తేగే పరిస్థితి లేకుండాపోయింది. తెలంగాణ ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం అవకాశం మృగ్యమైంది. ఇక్కడ కమ్యూనిస్టులు చెప్పే మాటలకు, ఇతర ఉద్యమకారులు చెప్పే మాటలకు కూడా కొంత పొంతనలేకుండాపోయింది. నిజాం హిందువులను మత మార్పిడిచేసేందుకు పెద్దఎత్తున కుట్ర చేశాడన్న వాదనలు అనేకం వున్నాయి. అయితే సాయుధ పోరాట సమయంలో, హైదరాబాద్ విమోచనంలో అనేక మంది ముస్లింలు కూడా నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భాలున్నాయి. సంఘటనలున్నాయి. తెలంగాణ సాయధ పోరాటానికి ముందే షేక్ బందగీ మరణం తెలంగాణ సమాజాన్ని నిద్రలేపింది. షేక్ బందగీ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఉద్యమకారుడు. హైదరాబాద్‌లో షోయబుల్లాఖాన్ అనే జర్నలిస్టు నిజాంకు వ్యతిరేకంగా అక్షర పోరాటంచేశారు. తెలంగాణలో ఆయన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు వార్తా కథనాలు రాశాడు. దాంతో ఆయన కాచిగూడ, చాధర్‌ఘాట్ మధ్యలో అర్ధరాత్రి చేతులు నరికేశారు. ముగ్ధుం మొహినొద్దీన్ అనే రచయిత ఆయన కవితలతో నిజాంకు కంటి మీద కనుకు లేకుండా చేశారు. అందువల్ల నిజాం వ్యతిరేక పోరాటంలో అన్ని వర్గాలు పాలు పంచుకున్నాయి. అందువల్ల హిందువులకు ఆ రోజుల్లో ముస్లింలు వ్యతిరేకం కాదన్న సంకేతాలు కొన్ని వున్నాయి. అంతే కాకుండా స్వయంగా నిజాం సోదరుడే ఆయనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సందర్భం వుంది. మొత్తానికి హైదరాబాద్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం జరిగింది. కాని ఆనాటి నెత్తుటి మరకలు మాత్రం ఇప్పటికీ పచ్చిగానే వున్నాయి.

మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17 అనేది కీలకపాత్ర పోషించిందని చెప్పడంలో సందేహం లేదు. ఉద్యమ సమయంలో కేసిఆర్‌తో సహా, బిఆర్ఎస్, జేఏసి నాయకులంతా సెప్టెంబర్ 17 నాటు పెద్దఎత్తున హడావుడి చేసేవి. అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని పోరాటం చేశాయి. తెలంగాణ వస్తే సెప్టెంబర్ 17 పెద్దఎత్తున ఉత్సవాలు జరిపిస్తాంటూ కేసిఆర్ ప్రకటనలు చేసేవారు. అయితే 1956లో ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఉత్సవాలు జరిపించలేదు. తర్వాత అదికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నిర్వహించలేదు. సెప్టెంబర్ 17ను నిర్వహిస్తే ఎక్కడ తెలంగాణ ఉద్యమ బీజాలు మళ్లీ చిగురిస్తాయో అన్న అనుమానంతో సెప్టెంబర్ 17ను ఒక రకంగా నిర్భంధ దినంగానే చూశారు. అధికారికంగా ఉత్సవాలు నిర్వహించాలని తెలంగాణ వాదులు,కమ్యూనిస్టులు ఎన్ని ఉద్యమాలు చేసినా ఉమ్మడి పాలకులు ఒప్పుకోలేదు. కాకపోతే అటు కర్నాటకలోనూ, ఇటు విధర్బలోనూ ఏటా విలీన దినోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఆ రోజు అక్కడి ప్రభుత్వాలు స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుతుంటారు. అంటే హైదబాదర్ రాష్ట్రానికి వచ్చిన అసలైన స్వాతంత్ర్య దినోత్సవంగా అధికారిక కార్యక్రమాలు చేపడతారు. తెలంగాణలో కూడా విలీన దినోత్సవాన్ని నిర్వహించాలని పాలకులను ఎన్ని సార్లు కోరినా పట్టించుకోలేదు. ఆగష్టు 15, జనవరి 26లు నిర్వహించిన ఉమ్మడి పాలకులు అక్టోబర్ 1ను తెలుగు రాష్ట్రం అవతరణ దినోత్సవంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించేవారు. సెప్టెంబర్ 17ను తొక్కిపెట్టారు. దాంతో తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ దీనిని ఒక అస్త్రంగా మల్చుకున్నారు. కాని ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోజుకు తెలంగాణ చరిత్రో అంత ప్రాదాన్యత లేదని కొట్టిపారేశారు. ఒక్కసారి కూడా ఆయన అదికారిక కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వలేదు. తెలంగాణ విమోచనంలో రాజును నిందించే సమయంలో ముస్లింలపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశముంటుందన్న ఒకే ఒక్క కారణంలో కేసిఆర్ నిర్వహించలేదు. దీనిని బిజేపి అనుకూలంగా మల్చుకున్నది. బిజేపి తాము అధికారంలోకి వస్తే అధికారింగా నిర్వహిస్తామని ప్రకటిస్తూ వచ్చింది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్‌లో విలీన దినోత్సవాలు బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామని ప్రకటించారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమే అవుతుంది. సెప్టెంబర్ 17 అనేది తెలంగాణలో ఒక చారిత్రాత్మకమైన రోజే అనడంలో సందేహం లేదు.

# నేటిధాత్రి

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్తా దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Tuseday 17-9-2024 Pages :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 142 Rs 6.00








Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


# State Government Orders Enquiry On 'Godown Danda'!

## Within 12 Hours Government Response After The News Published


Saturday 14-9-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 141 Rs 6.00

T.S. CIVIL SUPPLIES BHAVAN

Episode-1

exclusive

Fraud Business In The Name Of Godowns!

Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERABAD,NETIDHATHRI:

The corrupt people always search for new ways to plunder money to accumulate it for their future generations. In general there lies investment, income and profit in any business. But the business running by millars is unique in nature. There is no need of investment of single paisa and construction of either godowns or mills! Just required a certificate showing the person posses rice mill. This is enough to continue their business 'danda'. Just by showing one godown to the officials, can continue your illegal business activity without any interruption. This is the rice business trend is being continued in Telangana state.

Anybody if learnt about the nature of illegal rice business is running in Telangana state will definitely fell in great astonishment. Recently with one incident this entire episode of illegal business gets exposed. Since ten years the state government unaware of this business, even present government also doesn't have any information regarding to this business. Really speaking the government is not concentrating on the prevailing faults in the milling business. Millers are able to continue this business with secret understanding among them, which till now not

- •Rice Millers new 'danda' in the name of godowns
- •Civil Supplies department is in the hands of millers
- •Ne trends in rice 'danda'
- •Others rice is being shown in once account
- •Are they misguided the inquiry officers?
- •Are they getting support from officials?
- •Problem lies with only one godown
- •Entire millers showing only one godown
- •Years together this 'danda' has been continuing
- •Officials knows well about this fraud
- •They are habituated to the bribes given by those millers
- •These secrets well known to officials
- •The incident came into limelight in Warangal is just one example
- •Lower official are experts in misguiding the higher officials
- •Every year hundrends of crores misguiding
- •Misusing thousands of crores and crying for justice
- •70% mills are bogus •Only 30% mills are genuine
- •Showing bogus licence and resort to plunder
- •With the support of officials years together exploiting is going on
- •Some ring masters in districts are coverts for officers
- •Officials are working for the benefit of millers

The fraudulent men always busy in searching new ways to earn huge money in shortcut methods. Milling business becomes once such short route to earn lot of money without taking any risk. Here there is no place for capital, income and profit which is very common for every business. Here presents only counting the profits. How it is possible? If a business man is able to show a certificate that he owns a mill, he can be treated as miller. For this purpose there is no need for him to have a rice mill. Like this one can become a mill owner without having mill. Of course without assistance from the officials this is not possible. Officials only train them how to show wrong accounts! Without such cooperation from district officials this fraud activity is not possible for any business man. If anybody files a complaint, officials respond like responsible duty masters and complete their verification and give clean cheat to the business man on whom complaint is made. Then the higher officials also felt the complaint received might be false one! Like that entire episode ends with

action taken by the Civil Supplies department on the complaints received on fraudulent millers. It remains open secret that the fraudulent officers have strong connections with such millers.

These officials are giving receipts on mills those actually not present. They are totally extending their support to such business men. They know well that bills are issuing regarding to one godown to all required millers. It is astonishing that how they are able to keep secret about such fraud without leaking to higher officials? Even political leaders also unaware of such illegal activity because there were no occasions they raise this issue. This shows how these officials are playing their role with utmost care without exposing this 'danda'. Really speaking the number of mills are more than the number of millers in Telangana. Actually number of millers should be higher in number than mills because of partnerships. This shows how these bogus millers are continuing their illegal business in the state. Not only that it said that in Telangana only 30% millers are original and remaining 70% millers are fraud. This shows how these people are creating loss to exchequer of the government. Even now if the present rulers keep an eye on these frauds can prevent thousands of crores loss to the government. Such amount is useful for implementing various developmental and welfare schemes. The first task before the government is to eliminate such fraudulent millers. This is essential to prevent the rampant corruption among officials.

Scan QR to hear and read this news in our Netidhathri

HYDERABAD,NETIDHATHRI:

There is immediate response to the story published in 'Neti Dhatri' in the heading of 'Godown...golmal' (Fraud business in the name of godowns). Civil supplies department immediately entered into the field to find out the facts behind the mischief in the name of godowns. Now fraudulent millers fell in dilemma and not finding any way to come out of this situation. Civil supplies Commissioner wrote a letter to Warangal district Collector asking him go conduct inquiry on this mischief activity of millers. Collector also became serious on those responsible officials of civil supplies department and ordered to submit a report regarding to this matter. It is learnt that some officials already visited in secret the godown which became the centre point for all this fraudulent activity. It is also learnt that officials are deliberately keeping the facts revealed during their inquiry. Till now most of the millers are showing rice bags stored in a particular godown as belong to them. Like this the godown became like 'lifeline' for most of the millers. Entire episode is well known to civil supplies officials. It is also well known to them whom the godown originally belongs to.

- •Civil Supplies department get shaken with the news
- •Commissioner issued orders to Collector
- •Collector became serious on civil supplies officials
- •Officials are in dilemma
- •Previous report turned into bone of contention
- •Officials are not in a position either to support their report or to give new one.
- •If submits new report it will endanger their jobs
- •Officials made godown secret inspection
- •When they will submit their report?
- •There is possibility of making delay in preparing the report
- •Till now all this 'danda' run in secret
- •Most of the millers are not genuine
- •"Netidhathri" exposed the secrets behind this 'danda'
- •This 'danda' is continuing in entire Telangana
- •Ther government is getting heavy loss due to this mischief
- •Officials extended their full support to this illegal practice
- •Making enquiry with same department officials means giving keys to thieves
- •It is right time for the government to take stern action
- •What millers are saying is not correct
- •They are not getting losses
- •If really get loss, they won't continue this business
- •They took opportunity from the indifference nature of the government
- •They are earning crores of rupees

The officials have also fully aware that which millers are showing the rice bags of the same godown as their stock pile. Here nothing is there to hide and field level responsible officers fully aware of this fraud. Now civil supplies officials are pretending to surprise on this episode. Most of the millers are showing the same godown and the inspecting officials writing down their reports as said by the millers. Like this millers are earning crores of rupees in illegal manner and the officials are receiving lakhs of rupees for their extended cooperation. At the same time they took all precautionary measures to prevent any leak regarding this matter. In general millers have very good close connections with political leaders. This is also one reason for the officials to write reports in favour of the millers. Unfortunately now these officials remain as scapegoats for their doings and amorousness. While doing so they never think about the consequences if this fraud gets exposed. Temporary desires made them to fell in the pit themselves dug. Now present government is very much serious about this fraud in which officials extended their helping hand. If once commit any mistake with fear, it is highly impossible to come out of that slough. This is the fact proved in the case of officials who indulged in illegal activity to meet their ardent desire.

Now officials those responsible can't escape from this corruption. This type of illegal activity is not confined to Warangal. It is happening in entire Telangana state. When this fraud get exposed, the repercussions created, fell the officials of other districts in utmost despair caused by fear. Corruption became normal practice, but this episode is not only corruption but also severe crime. It is learnt that civil supplies officials once again visit the godown to conduct inquiry on the report. The repercussions created the by the published story 'Gomal Godowns' now fixed the officials in the clutch of corruption. How much time the officials will take to submit the report is to wait and see. At this juncture they can't prepare report against the previous one that already submitted by them. At the same time they also could not support the report that submitted. This we can say really as very much difficult situation for the officials. If they will take some time to submit the report, in this mean time it may possible to manage officials from bottom to higher level. In this back ground Civil Supplies Commissioner and Collector should impose pressure on submitting the report as early as possible. Then only this 'illegal danda' gets fully exposed. If the inquiry is done by the officials of the same department may not give fruitful results. Special investigation is needed to expose the entire 'danda' that causing severe loss to the exchequer.



Those millers who have been indulging in such illegal activities always used to say about heavy losses incurred to them. Every time millers won't speak other than the issue of losses. Then the government won't have any chance to speak on other issue, remain in silent and show indifferent attitude towards the millers. They used to Ancash this government weakness and continue their illegal 'danda' behind the screen. Really speaking only in Telangana government gave enormous freedom to the millers. Here there is no need for them to pay deposit amount. In other states any miller has to deposit specific amount prescribed by the state government. In Telangana millers misusing the freedom given by the government and continue their illegal rice business every time saying about heavy losses. Like that they want to get sympathy from the people by putting blame on the government. But in the behind screen what is happening is totally different. This is not known to the people. It is not possible for common man to understand the mischief caused by some millers who are doing illegal business. The exemption given by the government on deposit is the main cause for all this illegal 'danda'. Behind giving exemption on deposit the government intention is to encourage millers. Unfortunately this gentleness attitude of the government turns lenient for the millers. Now they are selling out their rice without knowledge of the government. In this course they always cheat the government with their sweet voices about losses. In this episode officials are also playing their role successfully taking every care not to expose their 'danda' and accumulating corruption money. In this course government should take severe action on such fraudulent millers which can create fear among others and prevent them from doing so in future.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం 17-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 142 రూ॥ 6.00




## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 50లక్షలు

### రేవంత్‌ను కలిసి చెక్కు అందించిన చిరంజీవి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
వరద బాధితుల సహాయార్థం పలువురు ప్రముఖులు సాయం అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ నటుడు చిరంజీవి రూ. 50 లక్షలు విరాళం ఇచ్చారు. రామ్ చరణ్ తరఫున మరో రూ.50లక్షలు అందజేశారు. ఈమేరకు సీఎం రేవంత్‌ను కలిసి చెక్కులను ఇచ్చారు. అమర్ రాజా గ్రూప్ తరఫున సీఎం సహాయనిధికి మాజీమంత్రి గల్లా అరుణ కుమారి రూ.కోటి విరాళం, సినీ నటులు అలీ రూ.3 లక్షలు, విశ్వక్ సేన్ రూ.10లక్షలు అందజేశారు. సినీ నటుడు సాయిధరమ్ తేజ్ రూ.10 లక్షలు, గరుడపల్లి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చారు.

# మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా

## రాజీవ్ విగ్రహాన్ని తొలగించే దమ్ముందా

- పదేళ్లపాటు తెలంగాణతల్లి విగ్రహం ఎందుకు పెట్టలే
- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి..గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సీఎం రేవంత్ ఫైర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు

12లో



## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

- విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ

12లో



## విమోచన దినోత్సవం అనేందుకు కాంగ్రెస్ జంకుతుంది

**కరీంనగర్ జిల్లా,నేటిధాత్రి:**
హిందువుల పండుగలకే ఆంక్షలు, నిబంధనలు ఎందుకని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవమని... తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చినరోజు అని గుర్తుచేశారు. రజాకార్ల అరాచకాలని మనం ఎప్పుడూ మరిచిపోలేమని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో బండి సంజయ్ ఈరోజు(సోమవారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మరిచిపోయిందని.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ఎంఐఎం పార్టీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భయపడి సెప్టెంబరు 17ను జరపడం లేదని విమర్శించారు. ఓవైసీ కాలేజీని హైడ్రా ఎప్పుడు కూల్చుతుందని బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణలో ఎవరూ అధికారంలో ఉంటే వారికి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం అని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగస్టు 15లాగా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని స్పష్టం చేశారు. మొన్నటిదాక హైడ్రా..... ఇప్పుడు విగ్రహాల లొల్లి అని విమర్శలు చేశారు. ప్రజా పరిపాలన దినోత్సవం అంటే తాము ఒప్పుకోమని... తెలంగాణ విమోచన దినోత్సవం అనడానికి కాంగ్రెస్ పార్టీకి అంత భయమెందుకని బండి సంజయ్ నిలదీశారు.

## తెలంగాణ ఆత్మతో ఆటలాడతారా ?

### తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట.. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెడతారా: కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తీరును ఖండించారు. తెలంగాణ స్వపరిపాలన సౌధం ముందు తుచ్ఛమైన స్వార్థ రాజకీయాలకు తెరతీస్తారా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట.. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెడతారా అంటూ విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ సర్కార్ తెలంగాణ తల్లిని అవమానిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్‌ను క్షమించదంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు.

'తెలంగాణ తల్లిని అవమానిస్తారా ? తెలంగాణ ఆత్మతో ఆటలాడతారా ? తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తారా ? తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ఊపిరి తీస్తారా? తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తారా ? తెలంగాణ మలిదశ పోరాట దిక్సూచిని దెబ్బతీస్తారా ? తెలంగాణ అమరజ్యోతి సాక్షిగా ఘోర అపచారం చేస్తారా ? తెలంగాణ స్వపరిపాలన సౌధం ముందు.. తుచ్ఛమైన.. స్వార్థ రాజకీయాలకు తెరతీస్తారా ? నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైన.. 'తెలంగాణ తల్లి' విగ్రహం పెట్టాల్సిన చోట 'రాహుల్ గాంధీ తండ్రి' విగ్రహం పెడతారా..?? తెలంగాణ కాంగ్రెస్‌ను క్షమించదు..!' అంటూ ట్వీట్ చేశారు.



సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తున్నది. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న ప్రదేశంలో ఎవరి విగ్రహాలు పెట్టినా ఊరుకునేది లేదని కేటీఆర్ గతంలోనే తేల్చిచెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజీవ్ విగ్రహాన్ని తొలగించి.. ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠామని స్పష్టం చేశారు.



## రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు వ్యతిరేకంగా రేపు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. రేపు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు
తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## ఆగమ్యగోచరంగా గురుకులాలు

### సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి.. సీఎం రేవంత్‌కు హరీశ్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు.

**హరీశ్‌రావు లేఖ సారాంశం..**
దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్లెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

**గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నం..**
ఇక గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత

12లో



## మహానిమజ్జనానికి జిహెచ్ఎంసి ఏర్పాట్లు

- రంగంలోకి 15వేల మంది సిబ్బంది
- రోడ్లపై చెత్తవేయొద్దన్న కమిషనర్ ఆమ్రపాలి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరఫున ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గణెళిష్ నిమజ్జనం నేపథ్యంలో బల్దియా అన్ని

12లో

## ట్యాంక్‌బండ్ పరిసరాల్లో నిమజ్జన జోష్

### అత్యవసర వైద్యం కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జంటనగరాల్లో గణెళిశ్ నిమజ్జన జోష్ కనిపిస్తోంది. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడి

12లో

## గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు
- ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు
- నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి
- మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
గణేష్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరఫున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు

12లో



## సీఎం అంజయ్యను ఏడిపించిన రాజీవ్ గాంధీ విగ్రహం అవసరమా..?

### రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించిన క్రిశాంక్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇవాళ సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణను బీఆర్ఎస్ పార్టీతో పాటు పలువులు తెలంగాణవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎలా పెడుతారని ప్రశ్నిస్తున్నారు.
ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్.. ఓ ఫొటోను ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు.. నాడు ఏపీ సీఎంగా ఉన్న అంజయ్యను పబ్లిక్‌లోనే బఫూన్ అని పిలిచి రాజీవ్ గాంధీ తీవ్రంగా అవమానించారని గుర్తు చేశారు. రాజీవ్ మాటలకు అంజయ్య ఏడుస్తూ కనిపించారు. అదే నెలలో అంజయ్య సీఎం పదవి నుంచి తొలగించారు. అలా అంజయ్యను అవమానించిన రాజీవ్ గాంధీ విగ్రహం.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ముందుకు ఎందుకు..? అవసరమా..? అని రేవంత్ సర్కార్‌ను క్రిశాంక్ నిలదీశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మంగళవారం 17-09-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 142 రూ॥ 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

# 'నేటిధాత్రి' తెలుగు దినపత్రిక 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన

# పూజా కార్యక్రమాలు







హనుమకొండ లోని "నేటిధాత్రి" కార్యాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన "ధాత్రి గ్రూప్స్" చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు "నేటిధాత్రి" తెలుగు వార్త దినపత్రిక ఎడిటర్ శ్రీ "కట్టా రాఘవేందర్ రావు" గారు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా విలేకర్లు,డెస్క్ ఇంచార్జీలు పాల్గొన్నారు"









నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
17-09-2024 మంగళవారం

# కేటీఆర్‌తో ఎంపీ వద్దిరాజు సమావేశం

డెస్క్, నేటిధాత్రి :
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రతో పాటు అసెంబ్లీ మాజీ స్పీకర్, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బాల్క సుమన్,గాదరి కిశోర్, పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి

- భక్తిశ్రద్ధలతో నిమజ్జనం వైభవంగా చేపట్టాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్
- సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ

సిరిసిల్ల, (నేటిధాత్రి):
వినాయక మండపాల నిర్వాహకులు నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ నెల 17న మంగళవారం వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అధికారులు సూచించిన మేరకు సౌండ్ బాక్సు పెట్టుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఇక్కడ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణపతికి వీడుకోలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, నేటిధాత్రి :
క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి విఘ్నాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరుపుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు జరుగనున్న నిమజ్జన కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు ప్రదీప్, సంగీత్, క్యాంపు కార్యాలయ సిబ్బంది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

## మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు



జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట పట్టణంలోని నాయని చెరువులో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో దాదాపు 150 కి పైగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపన జరిగిందని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా భారీ క్రేన్లను చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేశామని, నిమజ్జనం చేయడానికి మున్సిపల్ సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. వినాయక మంట పాల నిర్వాహకులు వినాయక విగ్రహాలను త్వరితగతిన శోభాయాత్రగా తీసుకొని వచ్చి సరైన సమయంలో నిమర్జనం చేసి వెళ్లాలని, వినాయక విగ్రహాలు వచ్చే దారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అధికారుల సమక్షంలో అన్ని రకాలైన చర్యలు తీసుకోవడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు అన్నారు. అదేవిధంగా చెరువు ప్రాంతంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ, విద్యుత్ డిపార్ట్మెంట్ లతోపాటు మున్సిపల్ శాఖ అధికారులు సైతం అందుబాటులో ఉండి తగిన సహాయ సహకారాలు అందిస్తారని వెల్లడించారు. ప్రజలందరూ సంతోషకరమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం చేసి వెళ్లాలని చైర్మన్ కోరారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :
రామాయంపేట పట్టణంలో సోమవారం రోజున గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా చిత్తారమ్మ దేవాలయ ప్రాంగణంలో సగర సంఘం ఏర్పాటు చేశారు. వినాయకుడి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చిత్తారమ్మ దేవాలయంలో వినాయకుడి విగ్రహానికి పూలమాలలు వేసి దూప దీప నైవేద్యాల మంగళ హారతులతో సగర మహిళలు, దేవాలయ ప్రాంగణ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన వేడుకలు భజన భక్తి సంకీర్తనలతో రామాయంపేట. పట్టణంలో పురవీధుల గుండా విఘ్నేశ్వరుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణ సగర సంగం సభ్యులు మాట్లాడుతూ గణనాథని చివరి పూజలు నిర్వహించి గంగమ్మ ఒడిలోకి విఘ్నేశ్వరుని నిమజ్జన వేడుకలు. భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటామని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్ర మానికి రామాయంపేట పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో విగ్నేశ్వరుని శోభాయాత్రలో విఘ్నేశ్వరున్ని చూడడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.



# ఘనంగా ప్రపంచ ఓజోన్ డే కార్యక్రమం

నర్సంపేట, నేటిధాత్రి :
ప్రపంచ ఓజోన్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో ఆవరణలో అసిస్టెంట్ ఏసిపి కిరణ్ కుమార్ మొక్కలు నాటారు.అనంతరం ఏసిపి మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బతినకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ,కాలుష్య నియంత్రణ కొరకు ఇంధన కాలుష్యాన్ని తగ్గించాలని అలాగే పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఆర్గనైజేషన్ సభ్యులు రాము సేవక్,పాలకుర్తి మహేందర్,పాలడుగుల నాగరాజు,ఏసిపి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవోపేతంగా గణనాథుని శోభాయాత్ర

- బై....బై....గణేశా... గణనాథునికి ఘనంగా వీడ్కోలు
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు....

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కి జై, గణపయ్యా ఇక సెలవు అంటూ భక్తి ప్రపత్తులతో ఆ ఆదిదేవుడు గణనాథునికి రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు వీడ్కోలు పలికారు. రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ వద్ద గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టేజ్ వద్దకు పట్టణంలోని ప్రతి వినాయకుడిని తీసుకువచ్చి అక్కడనుండి గోదావరి నది తీరానికి గణనాథుల నిమజ్జనం నిమిత్తమై తీసుకెళ్లారు. తొమ్మిది రోజుల పాటు మండపాల్లో ప్రతిష్టించిన వినాయకులను అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రాజీవ్ చౌక్ లో ఏర్పాటుచేసిన ఉత్సవ కమిటీ స్టేజ్ వద్దకు పట్టణంలోని ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని వినాయకులను సాగనంపారు. తీర్థప్రసాదాలు స్వీకరించి, సాంప్రదాయ వస్త్రాధారణతో యువతి, యువకులు నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ, కేరింతల కొడుతూ, భక్తిశ్రద్ధలతో గణనాధునికి సెలవు పలికారు. నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి ట్రాక్టర్లను,లారీలను, ట్రాలీలను మామిడి తోరణాలతో ముస్తాబులు చేసి విఘ్నేశ్వరుని నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడు తూ.... గోదావరి నది తీరానికి గణనాథులను తీసుకువె ళ్తున్న నేపథ్యంలో చిన్న పిల్లలను వెంట తీసుకెళ్లకూడదని, భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో తరలి వెళ్లాలని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఆది దేవుణ్ణి వేడుకుంటున్నామని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కమిషనర్ మురళీకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు గాండ్ల సమ్మయ్య,పెద్దపల్లి ఉప్పలయ్య, పల్లె రాజు, మిట్టపల్లి శ్రీనివాస్, రామడుగు లక్ష్మణ్, కంబగౌని సుదర్శన్ గౌడ్ ఆర్ముళ్ల పోషం, వేముల అశోక్, బెనివాల్ సంజయ్, పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# గంగమ్మ ఒడికి బయలుదేరిన గణనాథుడు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, నేటిధాత్రి :
భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన గణనాధునికి పూజారి వినయ్ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు గణపతికి ప్రత్యేక పూజలు చేసినారు అనంతరం ఎమ్మెల్యే గండ్ర దంపతులు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుని వేడుకున్నామని తెలిపారు అనంతరం జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరం కు గణపయ్యను టాటాఏసి గూడ్స్ వాహనంలో కాళేశ్వరం గోదావరి త్రివేణి సంగమానికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి దివ్యాంగ క్రీడాకారునికి ఆర్థిక సాయం అందజేత



భూపాలపల్లి, నేటిధాత్రి :
తెలంగాణ పారా (దివ్యాంగుల) స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ లో నిర్వహించిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలోని అంకుషా పూర్ గ్రామానికి చెందిన సాదా రఘు, పలిమేల మండలంలోని ముకునూరు గ్రామానికి చెందిన మట్టి సాగర్ లు తెలంగాణ రాష్ట్రం నుండి త్రో బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికయ్యారు క్రీడాకారులు జాతీయస్థాయికి వెళ్లే ఆర్థిక స్తోమత లేకపోవడంతో, వారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం సింగరేణి భూపాలపల్లి ఏరియా క్రీడాకారులు సోమవారం జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారులకు రూ. 12 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు దివ్యాంగ జాతీయస్థాయి క్రీడాకారుడు సాధా రఘు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి గౌడ్ లకు అందజేశారు. జాతీయస్థాయిలో ఎంపికైన ఇద్దరు దివ్యాంగ క్రీడాకారులు రఘు, సాగర్ లు ఈనెల 21 నుండి 23 వరకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచీ లో నిర్వహించే జాతీయస్థాయి పారా త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి క్రీడాకారుల సూపర్వైజర్ పర్శ శ్రీనివాస్, క్రీడాకారులు రమేష్ , వై తిరుమల, చంద్రశేఖర్, తిరుపతి, ప్రకాష్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణన చేయడం హర్షణీయం

## చేర్యాలలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

చేర్యాల, నేటిధాత్రి :
బీసీల కులగరణ చేయడం హర్షించదగ్గ విషయమని కుల గణనతో బీసీలకు ఎంతో మేలు జరుగుతుందని బీసీ సంఘం జిల్లా నాయకులు శవల్ల రాజయ్య, బోయిని రాజు అన్నారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో టీ కింగ్స్ హోటల్ లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ కుల గణన బీసీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కుల గణన తీర్మానం చేయడం హర్షణీయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోనే బీసీ కుల గణన సాధ్యమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 42శాతం రిజర్వేషన్లు కేటాయించడంతో వెనుకబడిన బీసీ కులాలకు ఎంతో మేలు జరుగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు కళలుగన్న బీసీ కులగణన కళ నెరవేర్చడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ బండారి కనకయ్య, బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు అందె అశోక్, ఆరే సాయిలు, జంగిలి యాదగిరి, కర్రె నర్సింహులు, శెట్టె సిద్దిరాములు, మ్యాక యాదయ్య, ఎగుర్ల ఎల్లయ్య, బండారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాని ఆర్థిక సాయం



రామయంపేట (మెదక్), నేటిధాత్రి :
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన మద్ది ముత్యాలు అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ మెదక్ జిల్లా ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# రూ. 25 వేలు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసిన ఎమ్మెల్యే

## డిపాజిట్ పాస్ బుక్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట (మెదక్), నేటిధాత్రి:
నార్సింగి మండల కేంద్రంలో సోమవారం. షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో కాశ్వతండలో షేక్ మోతి పాషా మరణించడంతో అతని భార్య యాకబ్బి పేరు మీద 25 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్‌ను అందించారు. ఈ సందర్భంగా రుక్మొద్దీన్ మాట్లాడుతూ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. ఎటువంటి సమస్య నైనా తన దగ్గరికి తీసుకెళ్లిన తన వంతు సమస్యను పరిష్కరించి సాయంలో చేయటంలో రోహిత్ రావు ముందుంటాడని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచి శేఖర్.గ్రామ పార్టీ అధ్యక్షులు చందు పాషా, తాజా మాజీ సర్పంచ్ షరీఫ్, బీసీ గ్రామ అధ్యక్షులు జి. స్వామి మైలారం సిద్ధి రాములు ఎస్టి సెల్ అధ్యక్షులు, బిక్షపతి, నాగరాజ్ యాదవ్, గణేష్, రాజశేఖర్, భూమయ్య, ఎం భాద్య, సలీం, గఫర్, చింతల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి వార్త కథనానికి స్పందన



చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గల ఎంగల్ చెరువు మత్తడి రోడ్డు ప్రమాదకరంగా మారిందని రెండు రోజుల క్రితం శనివారం రోజున నేటిధాత్రి పత్రికలో న్యూస్ రాగా గ్రామ స్పెషల్ అధికారి స్పందించి చర్య తీసుకుని మత్తడి రోడ్డును మరమ్మత్తులు చేపిస్తున్నారు సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సమస్యను స్పెషలా అధికారి దృష్టికి తీసుకెళ్లిన నేటిధాత్రి పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


ప్రమాదకరంగా మారిన ఎంగల్ చెరువు మత్తడి రోడ్డు
https://epaper.netidhatri.com/news/22245/66e45aaf9cf5714 Sep 2024Page 9

# వెదురు దినోత్సవ వేడుకలకు తరలిరండి

## మేదర సంఘం జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్



జమ్మికుంట, నేటిధాత్రి :
వెదురు దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో తరలిరావాలని కరీంనగర్ జిల్లా మేదర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మదిర రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర రవి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మేదర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18 న జరుగు ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు కరీంనగర్ జిల్లాలోని గీత భవన్ చౌరస్తా నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినతి పత్రము ఇవ్వడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాలోని ప్రతి మండలము, గ్రామము నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రపంచ వెదురు దినోత్సవం విజయవంతం చేయగలరని రవి కోరారు . ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిపిరెడ్డి లచ్చయ్య , సహాయ కార్యదర్శి సిలువేరు సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు ఏకుల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం సర్వేశం ,కొత్తపెల్లి మండల అధ్యక్షులు మధిర గంగాధర్, పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య, రేపాల వీరస్వామి ,ప్రభాకర్ బాలయ్య, వెంకన్నరసు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండలంలో బీజేపీ సభ్యత్వాలు అందజేత

## మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్

చందుర్తి, నేటిధాత్రి:
చందుర్తి మండలంలోని జోగాపూర్, కిష్టంపేట్, రామారావు పల్లి, సనుగుల గ్రామాలలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ హాజరై ఆయన చేతుల మీదుగా సభ్యత్వాలను అందించారు. అనంతరం పలు వినాయక మండపాల వద్ద స్వామివారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
17-09-2024 మంగళవారం

# ఆర్థిక సాయం అందజేత

గంగాధర, నేటిధాత్రి : గంగాధర మండలం కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్న %ఎం% సకీద్ పాషా గంగాధర గ్రామ పంచాయతీ ఎలక్ట్రిషన్‌గా పని చేస్తున్న గత కొన్ని రోజుల క్రితం కరెంట్ షాక్ తగిలి తన చేతను కోల్పోవడం జరిగింది. తన పాఠశాల లో చదువుకున్న జూనియర్ 2007-2008 బ్యాచ్ సభ్యులు ఈ విషయం తెలుసుకొని తాజా మాజీ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్ చేతుల మీదుగా 18000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బం దారి వెంకటేష్, పదాల రాము, గంగాధర గంగారాం, ఫ్యాట సంతోష్, ఫ్యాట సునీల్, అనిల్ అందజేశారు. %ఎం% సకీద్ పాషా కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మిలాద్ నబి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ సంపత్ కుమార్

పరకాల, నేటిధాత్రి : మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మదర్సా పిల్లలతో కలిసి కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ మానవ మహోపకారి మహమ్మద్ ప్రవక్త అని,ముస్లింలకే కాక సమస్త మానవజాతికి సంపూర్ణ మార్గ దర్శకులని,ప్రవక్త సమాజ సంక్షేమం కోసం సంస్కరణ కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని,మానవాళికి సత్య ధర్మాన్ని తెలియజేస్తూ వారి ఇహపర సాఫల్యాల కోసం కృషి చేసినారని కొనియాడినారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ మిలాద్ నబి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సాజిద్ అలీ, ఖయ్యూం,వరుపట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీల పాత్ర కీలకం

## సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



శాయంపేట, నేటిధాత్రి : గ్రామాల అభివృద్ధిలో స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీల పాత్ర కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.సోమవారం ఉదయం శాయంపేట మండల కేంద్రం లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, ఇతర శాఖల అధికారులతో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీపి ప్రత్యేక అధికారులు పంచాయి తీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందు తాయని అన్నారు. పంచాయి తీ కార్యదర్శులు ప్రతీ రోజూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఫాగింగ్ చేయా లని కోరారు. బతుకమ్మ, దసరా, దీపావళి పండగల దృష్ట్యా అన్ని గ్రామాలల్లో ఏర్పాట్లు ఇప్పటినుండే చేసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. మండలంలో ఉన్న క్రషర్స్ యజమానులతో అధికారులు మాట్లాడి వారి సహకారం తీసుకుని గ్రామాలలో ఉన్న గుంతలను డస్ట్ తో పూడ్చాలని అన్నారు.

## బాలకార్మికుల నివారణ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ - వరంగల్ వారికి చెందిన భారత సుస్థిర వత్తి యాజమాన్యపథకం(మారి )వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలకార్మికుల నివారణకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే..

శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు మొత్తం రూ. 3,04,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటున్నాడని తెలియజేయడం జరిగింది మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబా లకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు..

# మెడికల్ కళాశాలకు ఓంకార్ పేరు నామకరణం చేయాలి



నర్సంపేట, నేటిధాత్రి : నర్సంపేటలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అసెంబ్లీ టైగర్,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పేరును నామకరణం చేయాలని ఎంసిపిఐ (యు)నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం నాగుర్లపల్లెలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేసి అమరులకు నివాళులు అర్పించారు.అనంతరం గ్రామ కూడలిలో జరిగిన సభలో కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి కోసం,వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పటేల్, పట్వారి,జాగిర్దారి వ్యవస్థను రద్దుచేయాలని త్యాగాలుచేసి వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రజలకు పంచిన ఘనత మద్దికాయల ఓంకార్ కె దక్కిందన్నారు.ప్రజాపాలన అని చెప్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఓంకార్ కు సముచిత గౌరవం ఇవ్వాలని,నర్సంపేటలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి, స్మృతి వనం ఏర్పాటు చేయాలని అందుకు స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ,మంత్రులు దీనిపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం,మండల నాయకుడు అనుమాల రమేష్,స్థానిక నాయకులు జవాజి చంద్రమౌళి,కందికొండ నరసింహస్వామి ,గుర్రం రవి,కందికొండ సాంబయ్య,ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీ షర్ట్ ఓపెనింగ్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి




నడికూడ, నేటిధాత్రి: హనుమకొండ జిల్లా పరిషత్ మందిరం లో జరిగిన హనుమకొండ పి ఆర్ టి యు జిల్లా సర్వసభ్య సమావేశము అనంతరము పి ఆర్ టి యు రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ప్రత్యేకంగా రాష్ట్ర అధ్యక్షులు, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల చిత్రాలతో కూడిన టీ షర్ట్ ను తయారు చేయించిన నడికూడ మండల శాఖ టీ షర్ట్ ను పింగిలి శ్రీ పాల్ రెడ్డి ఓపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘం పై ఉన్న అభిమానంతో టీ షర్ట్ తయారు చేయించిన అచ్చ సుదర్శన్ ను శ్రీపాల్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు సంఘానికి విధేయుడుగా ఉండాలని,సంఘ అభివృద్ధికి కృషి చేయాలని,సంఘ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి ఎల్లారెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గఫార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టే ముక్కుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోమల్ రెడ్డి, నడికూడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకుజ్వల సతీష్, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్, పరకాల అధ్యక్షులు దగ్గు తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గోల్ల రాజుకుమార్, మాజీ పరకాల మండల అధ్యక్షుడు మోడెమ్ రాజేందర్ బాబు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు.



నర్సంపేట, నేటిధాత్రి : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ హాల్ లో వారోత్సవాల సభ సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ 1945నుంచి 1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగిందని ఆ క్రమంలో నెహ్రూ సైన్యం, నైజం ప్రభుత్వ పోలీసులు గుండాల దౌర్జన్యాలకు 4000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, ప్రజలు మరణించారని అన్నారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం మహారాష్ట్రలోని కొంత ప్రాంతం కర్ణాటకలోని కొంత ప్రాంతం అలాగే తెలంగాణ ప్రాంతంలో నిర్వహించగా ఈ పోరాటం స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి అనేక దేశాలలో పోరాటాలు కొనసాగాయని పేర్కొన్నారు. ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉన్నాయని కానీ నేడు కొన్ని పార్టీలు మేము అంటే మేమే వారసులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి,బోళ్ల సాంబయ్య, మండల నాయకులు కందికొండ రాజు,ఎండీ ఫారిదా,రుద్రారపు లక్ష్మి, బుర్రి ఆంజనేయులు,బేంబెలి మాలహల్ రావు, చల్ల నర్సింహారెడ్డి, మొగిలి, సంజీవ రెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పెండ్యాల సారయ్య, కమతం వెంకన్న, చెల్పూరి మొగిలి, వజ్జంతి విజయ,జగన్నాధం కార్తీక్,బిట్ర స్వప్న,ఉదయగిరి నాగమణి, ,గణిపాక ఇంద్ర,బి లక్ష్మి, కలకోటి అనిలు, గణిపాక విలియం కేరి,మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇవ్వాలి

## ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్యలి డిమాండ్.



చిట్యాల, నేటిధాత్రి : భారత దేశం లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని వారికి 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య ఫించన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్యలి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లయ్య మాట్లాడుతూ.... దళితులు అభివృద్ధి చెందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం ఇతర కులాలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పించన్లు ఇచ్చిందని తెలిపారు .ఈ ప్రభుత్వం కూడా 50 సంవత్సరాలు నిండిన ప్రతి దళితుడికి పించన్లు మంజూరు చేయాలని దళిత కుటుంబాలు అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ టేకుమట్ల మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఎత్తిన దొంతి అనన్య రెడ్డి

## ఎమ్మెల్యే దొంతి నివాసంలో గణపయ్యకు ఘనంగా వీడ్కోలు.





నర్సంపేట, నేటిధాత్రి : గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి కుటుంబ సభ్యులు తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశేష పూజలు అందుకున్న గణనాథుడు ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు. నర్సంపేట ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన గణపతికి ఆదివారం నిమజ్జనం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు దొంతి మాధవరెడ్డి శాలినిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కుమార్తె అనన్య రెడ్డి తానే వినాయకున్ని నిమజ్జనం కోసం స్వయంగా మోసుకెళ్లి భక్తిని చాటుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏటా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నర్సంపేట ప్రజలందరూ పసిడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నిత్యం వినాయకునికి పూజలు అందించినట్లు తెలిపారు. పూజల అనంతరం వినాయక నిమజ్జనం రోజున ఎమ్మెల్యే నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

# తుమ్మేటి సమ్మిరెడ్డి కి నివాళులర్పించిన యాప్ టీవీ అధినేత

జమ్మికుంట, నేటిధాత్రి : జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతిచెందగా యాప్ టీవీ అధినేత పాడి ఉదయానంద రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మాజీ మార్కెట్ చైర్మన్గా పది సంవత్సరాల కాలం పాటు పనిచేసిన తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో ఆకాల మృత్యువాత పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న యాప్ టీవీ అధినేత పాడి ఉదయానందరెడ్డి ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా మంచి నాయకుడిగా గుర్తింపు పొందిన సమ్మిరెడ్డి మరణం ఆ పార్టీకి తీరని లోటని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఉన్న సమయంలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా తగిన చర్యలు తీసుకున్నాడని పేర్కొన్నారు.
సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలని కోరారు.

# మా పోడు భూములు మాకే కావాలి

## ఫారెస్ట్ భద్రాచలం డివిజన్ అధికారి ఎఫ్‌డీఓ కి వినతిపత్రం



భద్రాచలం, నేటిధాత్రి : చర్ల మండలం దేవరపల్లి అడివిలో 2002 నుండి చెట్లు నరికి మోట్లు తీసుకోని భూమిదున్నీ పోడుభూములలో పత్తి కంది నూగు పంటలు వేసుకొని సాగులో ఉన్నారు సర్వేలు కూడా అయ్యాయి కానీ పట్టాలు కాలేదు ఈ సందర్భంగా సిపిఐ ఎంయల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు నాయకుడు ముసలి సతీష్ పాల్గొని భద్రాచలం ఫారెస్ట్ డివిజన్ అధికారి %ఖీణూ% కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా %ఖీణూ% మాట్లాడుతూ నా సర్వే ప్రకారం దేవరపల్లి గ్రామంలో 300, ఎకరములు పోడుభూమి ఉంది ఇందులో కొంత మొక్కలు పెట్టి భూమిలేని పేదలందరికి మనిషికి రెండు ఎకరములు భూమి ఇస్తానని ఆమి ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ మాట్లాడుతూ మొత్తం మొక్కలు పెడితే ఊరుకునేది లేదు ఊరిలో ఎవరు లేని సమయం చుసి మా భూమిలో మొక్కలు పెట్టారు వాటిని పీకేసాము మొక్కలు పీకాము అని అమాయక ప్రజలపైన నాయకుల పైన చర్ల పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టారు కేసు పెట్టిందే కాక మా భూమిలో ఉన్న పత్తిమొక్కలు పీకారు ఐన ప్రజలు ఎవరిని ఇబ్బంది చెయ్యలేదు కానీ మళ్ళీ %జీజదీ% తెచ్చి పోలీస్ లను పిలిపించి కాలువ తియ్యాలి అని అనుకున్నరు, మాకు ఇస్తాను అన్న భూమి మాకు ఇవ్వకుండా మొక్కలు పెట్టాలనీ సుస్తే రక్తంఐన చిందిస్తాం ప్రాణాలైనా అర్పిస్తాం చెంటూ కుంట భూమి కూడా పోనివ్వము అహర్నిశలు కష్టపడి చెమటోడిసి రూపాయలు రూపాయలు కూడబెట్టి దుక్కి దున్నీపంట వేస్తే ఇన్ని సవత్సరాల లేనిది ఇప్పుడు ఒచ్చి మొక్కలు పెడితే సిపిఐ ఎంయల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉదృతం చేస్తాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో తులసి ముత్యాలక్క రమేష్ నాగరాజు రామకృష్ణ రమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుడిని కిడ్నాప్ చేసి హత్యాయత్నం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్



భూపాలపల్లి, నేటిధాత్రి : సోమవారం జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అద్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య లు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై మహిళలపై రోజు రోజుకు పెరిగి పోతున్న సంఘటనలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. అందుకే దళిత బహుజనులు అందరూ ఏకమై బహుజ నులపై దాడిని ఖండించాలి దళితులపై దాడులు చేస్తున్న నిందితులను కఠినంగా శిక్షించక పోవడం వలన ఇటీవల వికారా బాద్ జిల్లా యాలాల మండలం ఎనికేపల్లి గ్రామ దళితుడు నట్టల మనోహర్‌ని ఇదే గ్రామానికి చెందిన ఇతర కులస్తులు బిటి రాజేందర్ మహేందర్ భాస్కర్ బాలరాజు రాము, శ్రీనివాస్‌లు కిడ్నాప్ చేసి కట్టేసి ఇనుప రాడ్‌తో కట్టెలతో మనోహర్ ని కొట్టి చంపడానికి ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. దళితుడిని కిడ్నాప్ చేసి హత్యా యత్నం చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు హత్య యత్నం కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. అందుకే గ్రామ స్థాయి నుంచి కుల మతాలకు అతీతంగా అందరినీ చైతన్య వంతులను చేయాలని మహనీయుల ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగింప చేయాలని కోరారు.
ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య , పారనంది రాములు మండల నాయకులు కోంద్ర సారయ్య అరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి పూజలో మాజీ మంత్రి



వనపర్తి, నేటిధాత్రి : శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం భక్త బృందం ఆధ్వర్యంలో వినాయకుడి పూజలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. పూజాలో కార్యక్రమంలోమాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్ రాఘవేంద్ర స్వామి సూర్యవంశం గిరి శ్రీధర్ రెడ్డి మల్లికార్జున్ టిఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి యుగంధర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా విజేత కు గణేష్ లడ్డు అందచేత



చిట్యాల, నేటిధాత్రి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల కేంద్రం లోని వెంకట్రావు పల్లి (సి) గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లిలక్కీ డ్రా కార్యక్రమంలో లక్కీ డ్రా విజేతగా నిలిచిన బయగాని సరిత-సంతోష్ గార్లకి అభయాంజనేయ స్వామి దేవాలయ అర్చకులు ఖమ్మం మెట్టు వరుణ్ శర్మ చేతుల మీదుగా లడ్డును అందజేయడం జరిగిందిలిఈ కార్యక్రమం లో అభయాంజనేయ దేవస్థాన కమిటీ చైర్మన్ అంకం సదానందం, కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# 'నేటిధాత్రి' తెలుగు దినపత్రిక
## 20 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన
# పూజా కార్యక్రమాలు



# వెళ్లిరావయ్యా విఘ్నేశ్వరా



**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ మహా నగరం లోని కరీమా బాద్ రామస్వామి గుడి వద్ద శ్రీ నవ యువ చైతన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి తొమ్మిది రోజులపాటు అశేష పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య సోమవారం గంగమ్మ ఒడికి చేరాడు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కనుల పండువగా సాగింది. డీజే మోతలు, డప్పు చప్పుళ్ల నడుమ జరిగిన శోభాయాత్రలో చిన్నా రులు, యువత నృత్యాలతో హోరెత్తించారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మ ఆడారు. పురవీధుల్లో ఊరేగింపు అనం తరం ఉర్సు రంగా సముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. అంతకు ముందు మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభయాత్రలో కమిటీ సభ్యులు తదితరులు పాలుగోన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

- ముందుకొచ్చిన యువతకు కృతజ్ఞతలు తెలిపిన బ్లడ్ మోటివేటర్ ముస్తఫా





**పరకాల నేటిధాత్రి:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం హనుమకొండ జిల్లా లో దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు సందర్భంగా పరకాల గవర్నమెంట్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సూర రాజేందర్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్, సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం లో 30 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్తదాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో సూర రాజేందర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్,సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,అనిల్,ఆరిఫ్ , నాగరాజు,నదీమ్,ఆజాం, ఇమ్రాన్,సిద్దు,కలీం ,ఇర్ఫాన్ షరీఫ్,సంతోష్ , రేణికుంట్ల అనిల్,మహమ్మద్ అఫ్రోజ్,మహమ్మద్ ఫెరోజ్ , సద్దాం,విశాల్,జూపాక సిద్దు,మహమ్మద్ లూకమన్ , శివ సాయి,రబ్బాని ఖాన్, రియాజ్,నవనీత్,సుల్తాన్ పాషా,అఖిల్,ఫయాజ్ గౌస్ ఆనంద్ ఖాజా మొయినుద్దీన్ , ఊరటి రవికుమార్,యాద రవికుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి

- పిఎసిఎస్ డైరెక్టర్ గంగాధర్ స్వప్న రాజు.

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని చింతలపల్లి లో హనుమాన్ టెంపుల్ లోని గణనాథుని. విగ్రహ దాత సొసైటీ డైరెక్టర్ గంగాధర్ స్వప్న రాజు సోమవారం రోజున కుటుంబ సభ్యులతో విగ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో సుఖసంతోషాలతో. పిల్లా .పాపలతో. పాడిపంటలతో. కలకాలం వర్ధిల్లాలని అగ్రనాదున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గణేష ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**తొర్రూరు(డివిజన్) నేటిధాత్రి:** బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కెర్ల సహదేవ్ తల్లి కక్కర్ల కాంతమ్మ ఇటీవల మరణించడంతో సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించి పరామర్శి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నా రు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మామిడాల తిరుప



తిరెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్,నాయకులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల బస్సుయాత్రకు నర్సంపేటలో ఘన స్వాగతం

- అమరవీరుల స్తూపం వద్ద నివాళులు
- ఈ నెల 27న సికింద్రాబాద్ లో జరిగే ఉ ద్యమకారుల సన్మాన పోస్టర్ ఆవిష్కరణ



**నర్సంపేట, నేటిధాత్రి:** దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య బస్సు యాత్ర నర్సంపేట పట్టణానికి చేరుకోగా నియోజకవర్గ వివిధ మండలల ఉఫ్యామకారులు ఘనస్వాగతం పలికారు. నర్సంపేట పట్టణ కేంద్రంలోని నందగిరి రజినీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బస్సు యాత్రలో భాగంగా ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రాష్ట్ర మహిళ ఫోరమ్ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తొలి,మలిదశ , ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులతో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమమ కారులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేఫెస్టోలో ఇచ్చిన హామీలు 250 గజాల ఇండ్లు డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్ , ఉద్యమ కారుల గుర్తింపు కార్డ్స్ ,25000 వెల పెన్షన్ పథకాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఈ నెల 27 సికింద్రాబాద్ లో జరిగే హరి హరి కలభవన్ లో తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం పోస్టర్ ను అవిష్కరించారు. ఈకార్య క్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి యాదగిరి,మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగని రాజీరు, జిల్లా అధికార ప్రతినిధి ఆకుల సాంబరావు,వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జి నర్మెట యాదగిరి,దార్ల రమాదేవి, పుట్టపాక కుమరస్వామి , సుదర్శన్ , వెంకట్ రెడ్డి,దోమల రవి, నెక్కొండ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కార్యదర్శి కత్తుల సదానందం, చెన్నారావుమండల గౌరవ అధ్యక్షులు అంగోతు వీరసింగ్, అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఉ డుగుల సాంబయ్య తో పాటు నెక్కొండ, చెన్నారావు పేట,దుగ్గొండి,నల్లబెల్లి ఖానాపూర్, నర్సంపేట మండలాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

# వారోత్సవాల ముగింపు సభ



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర పిలుపులో భాగంగా, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో వారోత్సవాల ముగింపు సభను నిర్వహించడం జరిగింది. బద్దం ఎల్లారెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సభకు పంతం రవి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చినా, తెలంగాణా మాత్రం నిజాం నియంతృత్వంలోనే ఉందని అణిచివేత లను,నిర్బంధాలు,హింసలు ఎన్ని ఎదురైన భూమికోసం,భుక్తికోసం,విముక్తి కోసం కామ్రేడ్ రావి, నారాయణరెడ్డి,కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి,కామ్రేడ్ ముగ్ధమ్ మొయినోద్దీన్ పిలుపుతో బందూకులు, బరిసెలు,కారం,గొడ్డన్లు అందుకొని తెలంగాణ ప్రజలు నిజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేశారన్నారు. 1947 నుండి1948 సెప్టెంబర్ 17న తెలంగాణాకు విమోచనం లభించేంతవరకు ఎనలేని పోరాటాలు సీపీఐ చేసిందన్నారు. ఇందులో భాగంగా 3000 గ్రామాలు విముక్తం చేసే క్రమంలో,4500 మంది తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరులు అసువులు భాసారని వారిని స్మరించుకోవడం కోసమే సెప్టెంబర్ 11 నుండి 17 వం కు తెలంగాణ సాయుధ పోరాట వారో త్సవాలని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి, సింగిరెడ్డి భూపతిరెడ్డి,అనభేరి ప్రభాకర్, గడ్డం తిరుపతి రెడ్డి వంటి వారి జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు తెలువడం కోసం పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అన్నారు. బద్దం ఎల్లారెడ్డి,సింగిరెడ్డి భూప తిరెడ్డిల విగ్రహాలను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహిం చాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కామ్రేడ్ కడారి రాములు నల్ల చంద్రమౌళి,అజ్జ వేణు, కే.వి అనసూర్య,సోమ నాగరాజు, తిరుప తిరెడ్డి,మంత్రి చంద్రయ్య, గాజుల పోశెట్టి,ఎల్ల సత్తమ్మ, తదితర నాయకులు సీపీఐ పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టిపిపి అభివృద్ధి పదంలో నడవాలని గణపతికి ప్రత్యేక పూజలు

**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోన ఎస్టిపిపి లోని మైసమ్మ తల్లి దేవాలయ ంలో ప్రతిష్టించిన వినాయకుడికి ఎస్టిపిపి ఈడి (హెడ్ అఫ్ ది ప్లాంట్)ఎన్. వి.రా జశేఖర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం ఈడి మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అభివృద్ధి పదంలో నడవాలని, ప్లాంట్ లో పనిచేసే కార్మికులు,ఉద్యోగులు అందరూ క్షేమంగా ఉండాలని, ఎల్లవేళలా ఆ దేవుని ఆశీస్సులు ఉ ండాలని ఆ గణపతిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్చకులు స్వామి వారికి ఉద్వాసన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు వినాయక నిమర్జన కార్యక్రమంలో భాగంగా ఎస్టిపిపి టౌన్షిప్ లో శోభయాత్ర నిర్వహిస్తామని ఆలయ



కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (పీసిఎస్) కే. శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) జె.ఎన్. సింగ్,ఏజీఎం (ఈ అండ్ ఎం)మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ,సీఎంఓఏఐ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్,ఇతర అధికారులు ఉద్యోగులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఈత చెట్టు పై నుంచి పడిన గీతా కార్మికుడు



**నెన్నెల, (మంచిర్యాల) నేటిధాత్రి:** ఈత చెట్టు పై నుంచి పడిన గీతా కార్మికుడు మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు పోతులూరి రాజ్ గౌడ్ ఈతచెట్టు పైనుంచి కింద పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా వెంటనే కుటుంబీకులు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. వెన్నుపూస విరిగిందని వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. క్షతగాత్రుని ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందజేయాలని గీత కార్మికుల మండల అధ్యక్షుడు మల్లా గౌడ్ కోరారు.

# ఎస్టిపిపి లో నూతన టైలరింగ్ బ్యాచ్ ప్రారంభం

**జైపూర్, నేటి ధాత్రి:** తేదీ 16.9.2024 సోమవారం రోజున ఎస్టిపిపి లోని సేవా భవన్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టిపిపి హెడ్ అఫ్ ది ప్లాంట్ ఎన్.వి.రాజశేఖర్ రావు పాల్గొని నూతన టైలరింగ్ బ్యాచ్ ని ప్రారంభి ంచడం జరిగింది. అనంతరం ఈడి ఎన్.వి.రాజశేఖర్ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మహిళా సాధికారతకు ఏంతో ప్రాముఖ్యతనిస్తుందని స్త్రీల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాదని, అందులో భాగంగానే సేవా సమితి ద్వా రా ప్రభావిత గ్రామాల లోని మహిళలకు వివిధ రకాలైన స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నదని తెలిపారు. దీనిలో భాగంగానే ఈ రోజున నూతన టైలరింగ్ బ్యాచ్ ను



25 మంది మహిళలతో ప్రారంభించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సదావకాశాన్ని మహిళలు అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని, తద్వారా వారు స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కో ఆర్డినేటర్ చిలుక అరుణ, టైలరింగ్ శిక్షకురాలు రఫియ,సింగరేణి సేవా సమితి ఇంచార్జి ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్,మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్ కు ప్రధమ చికిత్స అవసరం?

- ఆపసోపాలు పడుతూ ప్రభుత్వ హాస్పిటల్ ను నెట్టుకొస్తున్న వైద్య సిబ్బంది..
- అత్యుత్తమ సేవలు అందిస్తున్న పి.హెచ్.సి.లో కనీసం వసతులు కరువు
- చాలి చాలని వసతులతో,సిబ్బంది కొరత ఉన్నా కూడా వైద్య సేవలలో ముందుకే...
- హాస్పిటల్ కు వచ్చే రోగులకు మాత్రం మూగ జీవాల బెడద తప్పడం లేదు.
- కాంపౌండ్ వాల్ లేక,మార్కెట్ మాంసాకృతులను నేరుగా హాస్పిటల్ లోకి తెస్తున్న మూగ జీవాలు
- వైద్య సేవల్లో ఉన్న వసతులతో ముందున్న వైద్యం కోసం వచ్చే రోగులకు మాత్రం దుర్వాస తప్పడం లేదు..

**నేటిధాత్రి ,భీమాదేవరపల్లి:** 2006 సంవత్సరం నుండి ముల్కనూర్ లో ప్రజలకు ప్రైమరీ చికిత్స అందిస్తూ చాలి చాలని వసతులతో ఉండి లేని సిబ్బంది తో కాలమెల్లతీస్తూ వైద్య సేవలో తమదైన ముద్ర వేస్తున్న భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తూ జిల్లాలోనే గుర్తింపు పొందిన వాటిలో ఒకటై ఉంది. కానీ జిల్లాలోనే ఇప్పటివరకు ప్రహరీ గోడ లేని పిహెచ్సిగా గుర్తింపు సంతరించుకుంది. వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చే రోగులకు లోపలికి రాగానే గుప్పు గుప్పు మంటూ దుర్వాసన, మూగజీవాలు దర్శనమిస్తాయి. హాస్పిటల్ చుట్టూ కాంపౌండ్ వాల్ లేక ముందున్న మార్కెట్ యొక్క వ్యర్థాలను,మాంసాకృతులను లోపలికి తీసుకొస్తున్న మూగజీవాలు. ఏళ్లు గడుస్తున్నా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ కట్టించే నాథుడే కరువాయే. ఇదిలా ఉంటే చాలీచాలని సిబ్బందితో జిల్లాలోని అత్యుత్తమ సేవలు అందిస్తున్న పీహెచ్ లలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒకటి. ఇప్పటి కూడా మండలానికి కేంద్ర బిందువుగా ఉన్నటువంటి ముల్కనూర్ పి. హెచ్.సి.లో కేవలం ఒకే ఒక మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఉన్నారు. కనీసం మొన్న జరిగిన బదిలీల్లో నైనా ఒక ల్యాబ్ టెక్నీషన్ వస్తాడు కావచ్చు అనుకుంటే అది లేదు. ఉన్న వాళ్ళతోనే హాస్పిటల్ లో కాలం ఎల్లదిస్తున్న పరిస్థితి. అయిన వైద్యం కోసం వచ్చే వారికి మాత్రం తక్షణ చికిత్స లో ముందుండడం హర్షణీయం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పలుమార్లు కాంపౌండ్ వాల్ కొరకై అధికారులకు విన్నవించిన మోక్షం కలగలేదు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే నే మంత్రి కావడం మంత్రి పొన్నం ప్రభాకర్ అయినా చొరవ తీసుకొని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకోని వెంటనే హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడను కట్టించి బయట




నుండి వచ్చే వ్యర్థాలను, మూగజీవాలను అరికట్టేలా చూడాలని మండల ప్రజానీకం, హాస్పిటల్ కు వచ్చే రోగులు ఆకాంక్షిస్తున్నారు.

## ఈ విషయంకై మెడికల్ ఆఫీసర్ ను వివరణ కోరగా

గతంలో కరోన సమయంలో నేను ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మెడికల్ ఆఫీసర్ గా ఉన్న సమయంలో అప్పటి అధికారులకు కాంపౌండ్ వాల్ కొరకై అర్జీ పెట్టాను. అప్పుడు ఎస్టిమేషన్ దాదాపు 30 లక్షలు రూపాయలు దాకా వచ్చింది. తర్వాత బదిలీపై నేను ఎంజిఎం హాస్పిటల్ కు వెళ్లాను. మొన్న జరిగిన బదిలీలలో తిరిగి ముల్కనూర్ హాస్పిటల్ కు ట్రాన్స్ఫర్ పై వచ్చిన తరువాత ఈ సమస్యపై తీవ్రతను మా అధికారులకు వివరించాను. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్న అధికారులు అంటూ తెలిపిన ముల్కనూర్ మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి వివరణ తెలిపారు.

# శాయంపేటలోఅంగరంగ వైభవంగా గణేశుని నిమజ్జనం

- బై....బై....గణేశా... గణనా థునికి ఆటపాటలతో వీడ్కోలు

**శాయంపేట నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని గణనాథులను గణపతి బప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కి జై, గణపయ్యా ఇక సెలవు అంటూ భక్తి శ్రద్ధలతో ఆ ఆదిదేవుడు గణనాథునికి మండల ప్రజలు వీడ్కోలు పలికారు. గణేష్ మండపాల వద్ద తొమ్మిది రోజుల పాటు మండపాల్లో ప్రతిష్టించిన వినాయకులను అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని వినాయ కులను ఆటపాటలతో తీర్థప్రసాదాలు స్వీకరి ంచి, సాంప్రదాయ వస్త్రాధారణతో యువతి, యువకులు నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ, కేరింతల కొడుతూ, భక్తిశ్రద్ధలతో గణనాధునికి సెలవు పలికారు. నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ట్రాక్టర్లను,లారీలను,ట్రాలీలను మామిడి తోరణాలతో ముస్తాబులు చేసి విఘ్నేశ్వరుని నిమజ్జనానికి తరలించారు. శాయంపేట ఎస్సై



మాట్లాడు తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియమ నిబంధన పాటించా లని పేర్కొన్నారు మండల కేంద్రంలోని చెరువుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది చెరువుల వద్దకు గణనాథులను తీసుకువెళ్తున్న నేపథ్యంలో చిన్న పిల్లలను వెంట తీసుకెళ్లకూడదని, భక్తిశ్రద్ధలతో, నియమ నిబంధనలతో తరలివెళ్లాలని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఆది దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినం

నేడు 17 సెప్టెంబర్ తెలంగాణ విలీన దినం. భారతమాత బ్రిటిష్ సంకెళ్ల నుండి విముక్తి పొంది స్వతంత్రం, స్వేచ్ఛ, వాయువులు పీల్చుకుంటూ త్రివర్ణ పతాకం ఎగురుతుంటే దేశంలోని హైదరాబాద్ సంస్థానం జూనాఘడ్, కాశ్మీర్, ట్రవన్ కోర్ వంటి సంస్థనాలు ప్రజలకి స్వతంత్రం, స్వేచ్ఛ ఇవ్వకుండా రాజరిక వ్యవస్థలోనే కొనసాగుతున్నారు. హైదరాబాద్ సంస్థానంలోని ఫ్యూడల్, జమీందారులు, రాజాకార్ల రాక్షసత్వం ఆ తర్వాత భారత సైన్యం వీటన్నింటిని అంచివేసి తెలంగాణ సంస్థనాన్ని విముక్తి చేసినది. తెలంగాణలోని అసంఖ్యాకులైన ప్రజల తిరుగుబాటు చారిత్రాత్మకం. తెలంగాణ సాయుధ పోరాటం ఆనాటి రైతాంగానికది చావు బతుకుల పోరాటం హైదరాబాద్ పట్టణంలోని స్త్రీ, పురుషులకు కొత్త ఆశలు కల్పించి వాళ్లను తనలోకి లాక్కున్న పోరాటం అది. సాంస్కృతికమైన అణిచివేత నుండి మూఢత్వం నుండి అజ్ఞానం నుండి విముక్తి అనేది యోధులకు పోరాటంలో కనిపించిన కొత్త ఆశ.

## 1948 నాటికి తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ:

నిజాం రాజ్యంలో భూస్వామికి భూమి మీదనే కాక ఆ భూమిని ఆశ్రయించుకొని బ్రతికే ప్రతి మనిషి మీద హక్కు ఉండేది పెద్ద భూస్వాములుగా, తెలంగాణ జమీందారులు రైతులను, స్త్రీలను, పురుషలను, పిల్లలని తేడా లేకుండా తమ సొంత ఆస్తిగా పరిగణించేవాళ్లు ఆ వ్యవస్థలో భూస్వామి ఏ స్త్రీ మీదన్న మోజు పడ్డాడు అంటే ఆమె అతనికి లొంగి పోవాల్సిందే. బానిస స్త్రీగా భూస్వామ్య అవసరాన్ని అతని కుటుంబ అవసరాలన్నీ తమ చాకిరీతో తీర్చవలసిందే. హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం తనకు సేవ చేసిన వాళ్లకు బహుమతిగా భూమిని ఇచ్చేవారు మొత్తం రాష్ట్రంలో 40% ప్రాంతం జాగీర్లు, సంస్థానాలు, సర్ఫ్ ఏ కాస్ కింద ఉండేది మిగిలిన 60 శాతం ఖాల్సా దీవాని నిజాం పరిపాలన కింద ఉండేది.

## నిజాం కాలం నాటి సాంఘిక పరిస్థితులు :

ఉర్దూ ప్రభుత్వ భాష అయినప్పటికీ హైదరాబాద్ బహుభాషా ప్రాంతం ఎక్కువమంది ప్రజలు తెలుగు, కన్నడ, మరాఠీ మాట్లాడే వారు ఉండేవారు. 16 జిల్లాల్లో 8 తెలంగాణలో, ఐదు మరాఠా వాడలో, మూడు కర్ణాటకలో ఉండేవి. తెలంగాణ వాళ్లు అధిక సంఖ్యలో ఉన్న హిందువులు 85% భాషాపరమైన, సంస్కృతి పరమైన హక్కులు లేకుండా చేయడం ప్రభుత్వము విధానంగా ఉండేది. తెలుగు, మరాఠీలో దినపత్రికలు లేవు. జాతీయ వాదులకి ప్రభుత్వ అనుమతి లేనిది తెలంగాణ సంస్థలోకి ప్రవేశం లేదు. 1922 లో ఆర్య సమాజ్ అవతరణతో మరియు 1895 గణేష్ ఉత్సవాలతో నూతన ఉత్సవ మొదలైంది. 1901లో హైదరాబాద్ నగరంలో శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, 1904లో వరంగల్ లో రాజరాజ నరేంద్ర భాషా నిలయం ఏర్పాటుతో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది. దీనితో తెలంగాణ సమాజం జాగృతమైంది. 1921 లో మాడపాటి హనుమంతరావు ఆంధ్ర జన సంఘం ఏర్పాటు చేశారు. 1930లో ఆంధ్ర మహిళా సంఘాలు ఏర్పాటు, హైదరాబాదులో భాగ్య వర్మ రెడ్డి సంఘసంస్కర్తతో తెలంగాణ ప్రాంతం జాగ్రత్త చేయబడింది. పయామ్, రయ్యత్, సాగర్ వంటి పత్రికలు ప్రజల్ని మూఢనమ్మకాల నుండి మతోన్మాదాన్ని, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జాగృతం చేయడం జరిగింది.

ఇత్తాయి దుల్ ముసల్ మీన్ అని సంస్థ యొక్క మరో పేరే రజాకార్లు వీరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు అలాగే నిజాం ప్రభుత్వానికి, భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటం కూడా మొదలైంది. ఈ పోరాటలకై గ్రామీణ రక్షక కమిటీలు ఏర్పడ్డాయి. సాయుదులైన స్త్రీ, పురుషులు దళలుగా ఏర్పడ్డారు. వందల మంది గేరిల్లా యుద్ధంలో వివిధ పద్ధతులు అనుసరించి పాల్గొన్నారు. అలాగే రజాకార్ల మరణకాండలకు వ్యతిరేకంగా రైతులు చేసే పోరాటాలు వరంగల్, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ వివిధ తాలూకాలలో పోలీస్ స్టేషన్ల పైన దాడులు కూడా చేయడం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ రజాకార్ల పైన సాయిధ పోరాటంలో పాల్గొన్నటువంటి ముఖ్యులు రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రాజ బహుదూర్, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి, అలకుంద్ మీరి, మహేంద్ర, కస్తాల రామకృష్ణ, షేక్ బంధంగి, దొడ్డి కుమరయ్య, చాకలి ఐలమ్మ, పీయం వద, సుగుణమ్మ, కోటేశ్వరమ్మ, అచ్చమాంబ, ఉదయం, స్వరాజ్యం, సూర్యావతి, పోతుగంటి పోశెట్టి, బాశెట్టి గంగారం, చరందాస్, చిలుక దేవన్న మొలైనటువంటి వారు తెలంగాణ సాయుధ పోరాటంలో, రైతంగా పోరాటంలో చురకైన పాత్ర వహించి సకల తెలంగాణ ప్రాంతంలో సంస్థానంలో ప్రజల్లో జాగృతం చేయడం జరిగింది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వతంత్రం పొందినది కానీ మన తెలంగాణ సంస్థానం ఇంకా స్వతంత్రం పొందలేదు నిజాం ప్రభుత్వం అటు పాకిస్తాన్ లో సంస్థానాన్ని కలపడానికి సుముఖంగా ఉండడం. అలాగే ఐక్యరాజ్యా సమితికి వెళ్లడం దీంతో తెలంగాణ సంస్థనా ప్రజలు అప్పటికే సంవత్సర దాటిపోవడంతో వివిధ రకాల పోరాటాలు చేయడంతో భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో అనే పేరు పెట్టి భారత మొదటి దప ప్రధాన మంత్రి రక్షణ శాఖ మంత్రి అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యాన్ని పంపించి 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 తెలంగాణ రాజ్య ప్రజలకై పోరాటం చేసినది. నిజాం చివరికి లొంగిపోయి భారత దేశంలో తెలంగాణ సంస్థానాన్ని నిజాం సంస్థానాన్ని వినం చేసి విముక్తి పొందడం జరిగింది. నేడు సెప్టెంబర్ 17న విమోచన దినం, విలీన దినం సమైఖ్య దినం వివిధ పేర్లతో జరుపుకోవడం జరుగుతుంది. అటు కర్ణాటకలో ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్నారు. అలాగే తెలంగాణలో కూడా అధికారికంగా సెప్టెంబర్ 17న వివిధ పేర్లతో తెలంగాణ విమోచనాన్ని విలీనాన్ని వివిధ కార్యక్రమలతో అధికారికంగా జరుపుతున్నారు. ఈ దినాన్ని సకల జన ప్రజలు అందరూ నాటి ప్రజల పోరాటంలో అసులు బాసిన పోరాట యోదుల్ని తలచుకోవలసిన దినం. ఫలితంగా నేడు మనం రాజ్యాధికారంగాని, సకల జనులకు అందే విధంగా నేడు ప్రజలు జాగృతమై ప్రజా ప్రభుత్వం ఏర్పడేటట్లు ప్రజలు జాగృతం చేసే రోజు. నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవముగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నది.



వ్యాస రచయిత:
డా.తూము విజయ్ కుమార్ చరిత్ర విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం 9492700653

# నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి



- ప్రభుత్వం స్పందించి నష్టపోయిన వరి పంటను అంచనావేసి మట్టినే నమ్ముకున్న రైతులను కాపాడుకోవాలి.
- వరి పంట ఎకరాకు సుమారు 50 వేల చొప్పున 8 ఎకరాలకు నాలుగు లక్షల నష్టం వాటిల్లింది.
- ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాలు తప్పవు.
- నష్టం వాటిల్లిన క్రమంలో హరిగోశపడుతూ, నరకం అనుభవిస్తున్న రైతన్నలకు ప్రభుత్వం ఆర్థిక నిధిని అందించి నష్టపోయిన రైతుల కుటుంబాలకు అండగా నిలవాలి.
- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం చర్ల మండల నాయకులు కొండా కౌశిక్ డిమాండ్.

**భద్రాచలం, నేటిధాత్రి:**
చర్ల మండల పరిధిలోని గుంపెనగూడెం గ్రామాన్ని సోమవారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల నాయకులు కొండా కౌశిక్ సందర్శించడం జరిగింది. ఈ క్రమంలో అక్కడ రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గుంపెనగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భయంకరమైన వర్షాల తుఫాన్ల కారణంగా భారీ వరదలు రావడంతో సుమారు 8 ఎకరాలు వరి పంటలు మొత్తం నీట మునిగి రెండు మూడు రోజులు నీరు నిల్వ ఉండడంతో వరి పంటల మొత్తం సర్వనాశనం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తిని తినక కష్టం చేసి చెమటోడ్చి వ్యవసాయమే ఊపిరిగా చేసుకొని బ్రతుకుతుంటారని ఆయన తెలిపారు. ఇప్పటికే దుక్కులపేరిట, కూలీలా పేరిట, ఎరువుల పేరిట, పై మందుల పిచికారీ పేరిట, వరి పంట ఎకరాకు సుమారు 50 వేల రూపాయలు ఖర్చు చేశామని అలా ఎనిమిది ఎకరాల వరకు నష్టం వాటిల్లిందని రైతుల క్లుప్తంగా తెలిపారు అన్నారు. ఈ పెట్టుబడి నగదును బయట ఐదు రూపాయల వడ్డీలకు తీసుకొచ్చి వరి పంట వ్యవసాయానికి పెట్టుబడిగా పెట్టామని తీరా చూస్తే వరదల కారణంగా పంటలు మొత్తం సర్వనాశనం అయ్యాయని రైతన్నలు గోడువెళ్ళబుచ్చారన్నారు. తక్షణమే ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని తద్వారా రైతంగాన్ని కాపాడుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నష్టపోయిన రైతులు బంటు ఏడుకొండలు, మెంతుల సత్యనారాయణ, సోడి భద్రమ్మ, బంటు వెంకటేశ్వరరావు, బంటు మల్లయ్య, బంటు మల్లికార్జునరావు, బంటు చిన్న వెంకన్న, సోడే బాలరాజు, మెంతుల శ్రీను, మెంతుల వెంకటేశ్వర్లు, కోరం శ్రీను, ఆంద్రన్న, రవి,తదితరులు ఉన్నారు.

# నస్పూర్ హౌసింగ్ బోర్డ్ వినాయకుని లడ్డూ వేలం పాట 6516

**నస్పూర్ మంచిర్యాల నేటిధాత్రి:**
నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గణేష్ మండలి వద్ద ఈరోజు నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు మహా ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించగా వేలంలో పాల్గొన్నవారు రవి గౌడ్ 5500 రామారావు 6000 గడ్డం సత్యా గౌడ్, 6,516లకు వేలం పాట పడుకొని ఆ మహాగణపతి లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు గణపతి మహా ప్రసాదాన్ని వేలంపాటలో పాడుకున్న గడ్డం సత్యా గౌడ్ దంపతుల చేతిలో అయ్యగారు వేదమంత్రాలతో లడ్డు ప్రసాద్ గారిని సత్య గౌడ్ దంపతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని వేలంపాటలు గెలుపొందిన



వారిని శా ల్వాతో సన్మా

# కెసిఆర్ నగర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ లో నిన్నటి రోజు సిపిఐ ఆధ్వర్యంలో కాలనీవాసులతో సమావేశం నిర్వహించి వెంటనే మా సమస్యలు తీర్చాలని కోరిన కాలనీవాసులు వెంటనే స్పందించి ఈరోజు కెసిఆర్ నగర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్ సందీప్ కుమార్ జ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ఈ సందర్భంగా వారి యొక్క సమస్యలను మూడు నాలుగు రోజుల్లో తీర్చేలా చూస్తామని కాలనీవాసులకు చెప్పిన కలెక్టర్, ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కట్టించిన తర్వాత వారి యొక్క అవసరాలు, సమస్యలు తీర్చడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు మున్సిపల్ వారు వారిని గాలికి వదిలేసారు అన్నారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు వెంటనే నిన్నటి రోజు వారి సమస్య మాకు తెలుపగానే ఈరోజు కలెక్టర్ తో ఇక్కడికి వచ్చి వారి సమస్యలు వినడం జరిగిందన్నారు, త్రాగే నీటి సదుపాయం అలాగే, లైటింగ్ సమస్యలు, స్మశాన వాటిక లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు వాటిని తొందర్లోనే పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామన్నారు. వీరి వెంట ఎమ్మార్వో జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణ, కెసిఆర్ నగర్ కాలనీవాసులు ఉన్నారు.

# చేర్యాలలో ఘనంగా గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు

**చేర్యాల, నేటిదాత్రి:**
చేర్యాల పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లను చేర్యాల పోలీస్ మరియు మున్సిపల్ అధికారులు తగిన ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్ చేర్యాల సిఐ ఎల్ శ్రీను ఎస్సై వీరేష్ చేర్యాల మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి మరియు కౌన్సిలర్లు పర్యవేక్షించారు పెద్ద ఎత్తున గణపతులు చేర్యాల కుడి చెరువు లో నిమజ్జనం చేశారు



# ప్రజా సేవలో అంజనిపుత్ర మంచిర్యాల ఎస్సై సురేష్

**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లాలో సామాజిక సేవలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ మరింత ముందడుగు వేయాలని వారి సేవలు ఆదర్శమని మంచిర్యాల ఎస్సై సురేష్ హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు దీపేశ్ రేన్వ అన్నారు. సోమవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎస్సై సురేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు దీపేష్ రేన్వ అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో



మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందన్నారు, ఎండీ పిల్లి రవి మాట్లాడుతూ ప్రజల లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ .కిషన్, సదానందం, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో హొమంలో పాల్గొన్న భక్తులు



**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం శ్రీ గణేష్ పూజల సందర్భంగా హొమంలో పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ దంపతులు మాజీ ఉపాధ్యక్షులు పిన్నం నరేందర్ దంపతులు పూజలో మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కలకొండ భాగ్యలక్ష్మి వెంకటేష్ అనంత ఉమామతి కొంపల శ్రీలక్ష్మి కొండూరు మంజుల వెంకటేష్ మందులాపురుషోత్త తూనికల కొలతల శాఖ ఉద్యోగి స్వామి దంపతులు బచ్చు భరత్ దంపతులు సునీల్ ట్రేడర్స్ రవి దంపతులు మహేష్ దంపతులు మనీ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు చంద్రశేఖర్ శర్మ వారితో హొమాలు చేయించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం ఆర్యవైశ్యుల సహకారంతో మహిళా సంఘం సహకారంతో వినాయక చవితి పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించి న %శీ% దుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు దసరా సందర్భంగా నవరాత్రుల అమ్మవారి ఉత్సవాలు పురస్కరించుకొని ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పట్టణ ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం అందరూ సహకరించాలని కోరారు .వనపర్తి పట్టణంలో ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి నవరాత్రి ల ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందేటట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం స్పందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు . ఆహ్వాన పత్రికలు ప్రతి వార్డులో ఒకరికి అప్పజెప్పి ఆర్యవైశ్య కుటుం బానికే అందించాలని కోరారు ఆ న %శీ%త ఉమావతి కొంప ల శ్రీలక్ష్మి కొండూరు మంజుల వెంకటేష్ .పిన్నం వసంత ఆకుతోట సుప్రియా కొండూరు మంజుల పురుషోత్తం రాష్ట్ర ఆర్యవైశ్య సంగం నాయకులు గోనూర్ యాదగిరి బచ్చు వెంకటేష్ భక్తులు పాల్గొన్నారు

# బాయమ్మ పల్లె గణపతి లడ్డు వేలం 4,555

**ఓదెల(పెద్దపల్లి జిల్లా),నేటిధాత్రి:**
పెద్దపల్లి జిల్లా ఓదెల మంలం లోని బాయమ్మపల్లె గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి లడ్డు వేలంపాట లో నల్లగొండ అరుణ - సదయ్య గౌడ్ లు 4,555.రూపాయల కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లకిలో నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు

**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
గుండాల మండలం పెద్ద తోగు గ్రామం లో గణేష్ చవితి ఉత్సవాల్లో 9 నవరాత్రులు ఘనంగా పూర్తిచేసుకుని గ్రామంలో పల్లకిలో ఊరేగింపుతో నిమజ్జనానికి బయలుదేరిన గణేశుడు ఊరేగింపులో దొర కుంజా కాంతారావు, పటేల్ తాటి భాస్కర్ గణేష్ కమిటీ సభ్యులు చెన్నూరి సురేష్, భాడిశా గంగరాజు, సల్లూరి సురేష్, జాడి రాంబాబు,గ్రామస్తులు సల్లూరి పెంటయ్య, సునారి వెంకన్న, కుంజ లక్ష్మి, సువాసిని, సుమలత, సుశీల బాయమ్మ, చంద్రమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జోకేటోల్లు కూడా మాట్లాడితే ఎలా ఏఐటియుసి

**ములుగు టౌన్ నేటిదాత్రి:**
ములుగు జిల్లాలో యూనియన్ అనేది జాతీయ సంఘం ఎవ్వరితోనీ రాజీపడేది,జోకేది కాదు కేవలం కార్మికుల శ్రేయస్సు కోసం మాత్రమే పనిచేస్తుంది అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు ప్రకటనలో తెలిపారు, గ్రూపులుగా విడకొట్టవలసిన అవసరం కూడా లేదు అన్నారు, రెండు నెలల నుండి వేతనాలు రావడం లేదనేది వాస్తవం వాస్తవాన్ని గ్రహించి మీరు కూడా అదే మాట్లాడాలి కానీ ఈ జోకుడేంది అన్నారు,వేతన డబ్బులు ప్రభుత్వం నుండి వచ్చినా రాకున్నా కాంట్రాక్టర్ గారు ఇవ్వగలననే అగ్రిమెంట్ చేసుకుంటారు అనే ఆలోచన మీకు లేకపోతే ఎలా అన్నారు, మాకు సూపరింటెండెంట్ గారి మీదనో కాంట్రాక్టర్ గారి మీదనో ఎలాంటి చెడు ఆలోచన లేదు కేవలం కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని మాత్రమే డిమాండ్ చేశామని అన్నారు, అంతే తప్ప మరొకటి కాదు అన్నారు,ఈ విషయాన్ని పక్కకు పెట్టి, పూటకోమాట, జోకేటోల్లు,ఎదుటి యూనియన్ల మీద మాట్లాడకుండా వేతనాలు ఇప్పించడానికి ప్రయత్నం చేయాలని హితవు పలికారు

# మిట్టపల్లి గ్రామంలో ముగిసిన గణేష్ ఉత్సవాలు

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మిట్టపల్లి గ్రామంలో వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద నెలకొల్పిన విగ్నేశ్వరుడి యొక్క లడ్డు వేలంపాటలో 15,616 రూపాయలతో జుంబిడి మౌనిక సాయికుమార్ దంపతులు అలాగే 2 కేజీల లడ్డుని విగ్రహ దాత రామ టెంకి సమ్మయ్య రుతిక దంపతులు 5 కేజీల లడ్డుని వేలంపాటలో దక్కించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో లడ్డుని వేలంలో పొందిన వారికి ఇచ్చారు. గణపతికి పూజలు చేసి గ్రామంలో గణపతిని ఊరేగింపు కార్యక్రమం చేసి గ్రామ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామస్తులు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముండపనిర్మానానికి భూమి పూజ



**తంగళ్ళ పల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో కళ్యాణ మండపానికి భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి భూమి పూజ కార్యక్రమం లో గజ బీమ్ కార్ సంతోష్ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీలకతీతంగా అందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో నూతన కళ్యాణ మండపం నిర్మాణాన్ని నాలుగు నెలలోపు కళ్యాణ మండపాన్ని పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కోరడం జరిగిందని ఇంకా పది లక్షలు అమౌంట్ మండపానికి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ వీప్ఆది శ్రీనివాస్ ద్వారా తీసుకువెళ్లి మంత్రులతో మండప నిర్మాణానికి కావలసిన నిధులు సమర్పించాలని కోరడం జరిగిందని అలాగే మండలంలో పలు గ్రామాల ప్రజలు అనేక శుభకార్యాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు









# ‘ధూమ్ 4’లో విలన్‌గా సూర్య.!

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్దమైనట్లు తెలుస్తుంది. అయితే హీరోగా కాకుండా విలన్‌గా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయబోతున్నాడు సూర్య. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ ధూమ్ సినిమాల గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి మూడు సినిమాలు రాగా మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇక ఈ సినిమాలల్లో హీరోల కంటే విలన్‌లకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుదన్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్‌లో జాన్ అబ్రహాం విలన్‌గా నటించగా.. ధూమ్ 2లో హృతిక్ రోషన్ విలన్‌గా నటించి మెప్పించాడు. ఒక థర్డ్ పార్ట్‌లో అయితే బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ నటించి రూ.500 కోట్లకు వసుళ్లను సాధించాడు. తాజాగా ఈ సినిమా పార్ట్ 4 రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ పార్ట్‌లో విలన్‌గా సూర్య నటించబోతున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే అటు తమిళ ఫ్యాన్స్‌తో పాటు ఇటు తెలుగు ఫ్యాన్స్‌కు పండగా అనే చెప్పుకోవాలి. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ సినిమాకు కూడా ఫస్ట్ మూడు పార్ట్‌లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే ‘ధూమ్ 4’కు కూడా కథను అందించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు సూర్య ఇప్పటికే 24 సినిమాతో పాటు ‘విక్రమ్’ చిత్రంలో నెగిటివ్ రోల్ చేసి అలరించాడు. విక్రమ్ సినిమాలో ఆయన చేసిన రోలెక్స్ పాత్రకు అయితే ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు అని చెప్పవచ్చు.



# రాంచరణ్ గేమ్ ఛేంజర్ సెకండ్ సింగిల్‌పై హింట్

రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గేమ్ ఛేంజర్ హ్యాష్‌ట్యాగ్‌తో మోనోక్రోమాటిక్ స్టిల్‌ను ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేశాడు ఎస్ థమన్. గేమ్ ఛేంజర్ అప్‌డేట్ ఎదురుచూస్తున్న అభిమానుల కోసం రెండో పాట సూపర్ స్టైలిష్‌గా ఉండబోతుందని, త్వరలోనే సందడి చేయబోతుందని థమన్ హింట్ ఇచ్చేసినట్టు అర్థమవుతోంది. మరి సెకండ్ సింగిల్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ వస్తుందేమో చూడాలి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. శంకర్ టీం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో కథానుగుణంగా రాంచరణ్ తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.



# సుస్వరాల మెకానిక్ రాకీ

యువహీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘మెకానిక్ రాకీ’. మీనాక్షి చౌదరి కథానాయిక. రవితేజ ముళ్లపూడి దర్శకుడు. రామ్ తాళ్లూరి నిర్మాత. దీపావళి కానుకగా అక్టోబర్ 31న సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన తొలి పాటకూ, ఇతర ప్రచార చిత్రాలకు మంచి స్పందన వస్తున్నది. ఈ నెల 18న ఈ సినిమాలోని సెకండ్ సింగిల్‌ని మేకర్స్ విడుదల చేయనున్నారు. ‘ఓ పిల్లో..’ అంటూ సాగే ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, జెక్స్ బిజోయ్ స్వరపరిచిన ఈ పాటలో విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరిల లవ్లీ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ కటసాని, నిర్మాణం: ఎస్ఆర్‌టి ఎంటైర్టైన్మెంట్స్.






# ‘దేవర’ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా సూపర్‌స్టార్.?

మరో 11 రోజుల్లో ‘దేవర’ సందడి షురూ కానున్న విషయం తెలిసిందే. ‘అరవింద సమేత వీర రాఘవ’ వంటి బ్లాక్ బస్టర్ తరువాత ఎన్టీఆర్ సోలోగా వస్తుండటంతో ఈ మూవీపై ఇటు టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా 5 లక్షలకు పైగా టికెట్స్ బుక్ అయినట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు రీసెంట్‌గా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు టాలీవుడ్ నుంచి సూపర్ స్టార్ మహేశ్ బాబుని పిలవాలని దేవర టీం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే భరత్ అనే నేను ఈవెంట్‌కు ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా వచ్చి సందడి చేశాడు. దీంతో అప్పటినుంచి మహేశ్ తారక్‌ల మధ్య బాండింగ్ మరింత ఎక్కువ అయ్యింది. అయితే ఈ ఈవెంట్‌కు మాత్రం మహేశ్ వస్తే అభిమానులకు ఆనందానికి హద్దు లేకుండా పోతుందని చెప్పవచ్చు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాకు జనతా గ్యారేజ్ ఫేం కొరటాల శివ దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. సైఫ్ అలిఖాన్ విలన్ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, గెటప్ శ్రీను తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళం, తమిళం భాషలలో సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా బిడ్డను నేనే పెంచుతానంటున్న దీపికా పదుకొణె

అమ్మతనాన్ని పరిపూర్ణంగా అనుభవించడం అదృష్టం. ఆ అదృష్టానికి దూరం కాను. నా తల్లి నన్నెలా సాకిందో, నేనూ నా బిడ్డను అలానే సాకుతా. నా బిడ్డకు అమ్మ ప్రేమను సంపూర్ణంగా అందిస్తా.’ అంటున్నది బాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్ దీపికా పదుకొణె. ఈ నెల 8న ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బేబీ పెంపకం విషయంలో దీపిక ఓ బలమైన నిర్ణయాన్ని తీసుకున్నదట. సాధారణంగా సెలబ్రిటీలూ.. తమ పిల్లల్ని చూసుకునేందుకు ఎక్కువ మొత్తంలో డబ్బు వెచ్చించి, నానీ (ఆయమ్మ) లను నియమిస్తుంటారు. కానీ దీపి క..అలాంటి వాటికి తాను పూర్తి విరుద్ధమని తేల్చి చెప్పేసిందట.‘ఐశ్వర్యరా య్, అనుష్కశర్మ కూడా తమ బిడ్డలను ఆయమ్మల సహాయం లేకుండానే పెంచుకున్నారు. నేనూ వారి దారి లోనే పయనిస్తా. నా బిడ్డను నేనే పెంచుతా. కెరీర్ కూడా దాని తర్వాతే.’ అని పేర్కొన్నదట దీపిక. అంతేకాదు, తన పాపను ఫొటోలకు కూడా దూరంగా ఉంచాలని ఆమె నిర్ణయం తీ సుకున్నదట. సరైన సమ యం వచ్చినప్పుడే తమ బిడ్డను ప్రపంచానికి పరిచయం చేయాలని దీపిక దం పతులు భావిస్తున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

# బాలీవుడ్ సూపర్ హిట్ ‘కిల్ సినిమాను రీమేక్ చేస్తున్న రాఘవ లారెన్స్.?

ప్రముఖ కోలీవుడ్ కొరియోగ్రాఫర్, దర్శకుడు, నటుడు రాఘవ లారెన్స్ ప్రస్తుతం కాంచన 4 సినిమాలో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఒకవైపు జరుగుతుండగా.. మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా బాలీవుడ్ నుంచి చిన్న సినిమాగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం కిల్ బాలీవుడ్ యువ నటులు లక్ష్ లాల్వానీ తాన్య మనక్తిలా రాఘవ్ జుయల్ ప్రధాన పాత్రల్లో నటించగా.. సీనియర్ నటుడు ఆశిష్ విద్యార్థి కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకు నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వం వహించగా.. ధర్మా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం జులై 5న విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా సినిమాలోని ఫైట్ సీన్స్‌కు అయితే ప్రేక్షకులు థ్రిల్ అవ్వడం ఖాయం అని చెప్పారు. ఇక తెలుగు నుంచి వచ్చిన కల్కి సినిమాను తట్టుకుని బాక్సాఫీస్ వద్ద గట్టి పోటి నిచ్చింది ఈ చిత్రం. ఇదిలావుంటే ఈ సినిమాను రాఘవ లారెన్స్ రీమేక్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారాయి. రాఘవా లారెన్స్ కెరీర్‌లో 25వ సినిమాగా రాబోతున్న ఈ సినిమాను రమేష్ వర్మ దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఏ స్టూడి యోస్ లిమిటెడ్, హవిష్ ప్రోడక్షన్ బ్యానర్‌లపై ఈ సినిమా వస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై మరింత సమాచారం త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




# తెలుగు తెరపై తమిళ మందారం

ఈ అమ్మాయి పేరు అతిథి శంకర్. ఈ అందాలబొమ్మది సామాన్యమైన నేపథ్యం కాదు. దక్షిణాది సినిమాను పానిండియా స్థాయికి తీసుకెళ్లిన గ్రేట్ డైరెక్టర్ శంకర్ ముద్దుల తనయే ఈ ముద్దుగుమ్మ. ఈమె మంచి గాయని కూడా. వరుణ్‌తేజ్ నటించిన ‘గని’ సినిమాలో ఓ పాట కూడా పాడింది. ఎంబీబీఎస్ చదివింది. అసలు విషయం ఏంటంటే.. ఈ చెన్నై చందమామ త్వరలో కథానాయికగా తెలుగుతెరపై అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. సినిమా పేరు ‘వీర ధీర శూర’.బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ఇందులో కథానాయకులు. ఇది తమిళ చిత్రం ‘గరుడన్’కి రీమేక్. విజయ్ కనకమేడల దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. అతిథి కూడా సెట్లోకి అడుగుపెట్టింది. ముగ్గురు స్నేహితుల కథగా ఈ సినిమా రూపొందుతున్నదని, స్నేహం, స్వార్థం, ప్రతీకారం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని ఫిల్మ్ వర్గాల సమాచారం. ఈ సినిమాలో మరో కథానాయిక కూడా ఉందట. ఆమె పేరు త్వరలో ప్రకటిస్తారట.





# జింక్‌తో సింక్ అవుదాం



ఒక బిడ్డకు జన్మనిచ్చే శక్తి ఉన్న మహిళ.. నడివయసుకు వచ్చాక శక్తిచాలక అనారోగ్యంతో సావాసం చేస్తుంది. నలభైలో వచ్చే కీళ్ల నొప్పులతో అరవై దాకా బతుకీడుస్తుంది. యాభైలోనే రోగనిరోధక శక్తి ఉడిగిపోయి.. డెబ్బయ్ ఏండ్లు వచ్చేదాకా అవస్థలు పడుతుంది. ఇందుకు ప్రధాన కారణం నడి వయసులో శరీరానికి సరిపడా పోషకాలు అందకపోవడమే! విటమిన్స్, మినరల్స్‌తోపాటు జింక్ కూడా అతివ ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో కొన్నిరకాల కీలకచర్యలు జరగడంలో ఈ ఖనిజం దోహదం చేస్తుంది.



మహిళలకు ప్రతిరోజూ 9 మిల్లీగ్రాముల జింక్ అవసరం. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. గాయాలను నయం చేస్తుంది. జింక్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు ఇవి. మీ డైట్ చార్ట్‌లో వీటికి చోటిచ్చి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి.

మాంసాహారం, పౌల్ట్రీ ఉత్పత్తుల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మాంసాహారంతో పోలిస్తే.. శాకాహారంలో జింక్ లభ్యత తక్కువ. అయితే.. బ్రెడ్, చిక్కుళ్లు, కాయధాన్యాలు, పప్పు దినుసులు మొదలైన వాటిలో జింక్ లభిస్తుంది.

గుమ్మడి, పొద్దుతిరుగుడు గింజల్లో జింక్ అధికంగా లభిస్తుంది. ఈ గింజలను తినడం వల్ల మహిళల జీవక్రియకు అవసరమైన జింక్ అందుతుంది. రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. హార్మోన్ స్థాయులు కూడా అదుపులో ఉంటాయి. వీటిని స్నాక్స్ రూపంలో, పెరుగు, సలాడ్స్‌లో కలిపి కూడా తినొచ్చు.

గుడ్డులో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ప్రొటీన్, విటమిన్లతోపాటు జింక్ కూడా వీటిలో దొరుకుతుంది. ఉడికించిన గుడ్డు గానీ, ఆమ్లెట్ రూపంలో అయినా తినొచ్చు.



డార్క్ చాక్లెట్‌లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యం, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. డార్క్ చాక్లెట్ తరచుగా తీసుకుంటే శరీరానికి అవసరమైన జింక్ లభిస్తుంది. 70% కోకో ఉన్న డార్క్ చాక్లెట్‌ను మితంగా తీసుకుంటే మంచిది.

జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్, పిస్తాలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్‌తోపాటు జింక్ తగిన మోతాదులో ఉంటుంది. ఇది మహిళల్లో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

పాలు, పెరుగు, జున్ను, వెన్న లాంటి పాల ఉత్పత్తుల్లో జింక్, కాల్షియం లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



## మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చికెన్‌లో ఆ పార్టును అస్సలు తినవద్దు..!

ప్రొటీన్‌లు పుష్కలంగా ఉండే ఆహారం చికెన్. నాన్ వెజ్ ప్రియులు అత్యంత ఇష్టంగా దీన్ని తింటారు. డైట్ చేసేవాళ్లు తమ డైట్‌లో చికెన్‌ను భాగం చేసుకుంటారు. అయితే వాళ్లు ఫ్రైడ్ చికెన్ కాకుండా గ్రిల్డ్ చికెన్ తింటారు. అయితే ఈ చికెన్‌లో ఫారమ్ చికెన్ కంటే నాటు కోడి చికెన్ మంచిది. అయితే నాటు కోళ్ల లభ్యత తక్కువగా ఉండటం, ధర అధికంగా ఉండటం లాంటి కారణాల వల్ల ఎక్కువ మంది ఫారమ్ చికెన్‌కే మొగ్గు చూపుతారు. ఈ ఫారమ్ చికెన్‌లో కొన్ని భాగాలు తినకూడదని, అవి ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి చికెన్‌లో ఆరోగ్యానికి మంచివి కానివేవో ఇప్పుడు తెలుసుకుందాం..

### చర్మం

చికెన్‌లో ఆరోగ్యానికి అత్యంత కీడు చేసేది చర్మం. కోడి చర్మం తినడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. దానిలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. అది గుండెకు ప్రమాదకరం. అంతేగాక చికెన్ తాజాగా ఉండేందుకు రసాయనాలు కలిపే అవకాశం ఉంది. కాబట్టి చర్మాన్ని తినడంవల్ల ఆ రసాయనాలు కూడా మన బాడీలో చేరుతాయి. ఇది రకరకాల అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే కార్డియాలజిస్టులు చికెన్ తక్కువగా తినాలని, తిన్నా స్కిన్ అస్సలు తినకూడదని సలహా ఇస్తారు. చికెన్ స్కిన్‌లో అసంతృప్త కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయని, అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది ప్రమాదకరమని చెబుతుంటారు.

### కోడి చర్మంలో మంచి కొవ్వులూ ఉన్నాయా..?

కోడి చర్మం ఆరోగ్యానికి ప్రమాదకరమే అయినా అత్యంత అరుదుగా తీసుకుంటే మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కోడి చర్మంలో ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వులు ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు. కాబట్టి గుండె జబ్బులు లేనివాళ్లు అరుదుగా నెలకు ఒకటి రెండు సార్లు స్కిన్‌తో కూడిన చికెన్ తింటే ఆరోగ్యానికి మంచిదేనట. కానీ అంతకు మించితే మాత్రం శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదం ఉందట.

### చికెన్ ఏ పార్టులో కొవ్వు తక్కువ..?

చికెన్ బ్రెస్ట్ భాగంలో కొవ్వు తక్కువగా, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కోడి ఛాతి మాంసం ఆరోగ్యానికి మంచిది. ఇది బరువును నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. కండరాల పుష్టికి కూడా చికెన్ బ్రెస్ట్ మంచిది. చికెన్ తొడ మాంసం కూడా మంచిదే అయినా బ్రెస్ట్ మాంసం కంటే శ్రేష్ఠం కాదు. ఎందుకంటే బ్రెస్ట్ మాంసం కంటే తొడ మాంసంలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా చికెన్ వింగ్స్‌లో కూడా కొవ్వు ఎక్కువగా ఉంటుంది. కేలరీలు కూడా ఎక్కువ ఉంటాయి. కాబట్టి వీటిని ఫ్రైస్ లాగా కాకుండా గ్రిల్ చేసుకుని తినడం మంచిది.



## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!

ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

### ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

## శీతాకాలం సమస్యలకు ఆయుర్వేద చిట్కాలు!

చలికాలంలో ఎన్ని జాగ్రత్తలు పాటించినా కొన్ని చిన్నపాటి సమస్యలు సమసిపోకుండా వేధిస్తూనే ఉంటాయి. వాటిని ఆయుర్వేద చిట్కాలతో అదుపుచేసే వీలుంది. అదెలాగంటే.....

పొడిచర్మం: పెరుగు, మజ్జిగ కలిపి చర్మానికి పూసుకుని ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. కలబంద గుజ్జుకు చెంచా కాకరకాయ రసం చేర్చి, కలిపి ముఖానికి పూసుకుని రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. పొద్దునే కడిగేసుకోవాలి.

### పొడి జుట్టు:

గుడ్డు పచ్చసొన, ఆలివ్ ఆయిల్ కలిపి వెంట్రుకలకు పట్టించి 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. నీళ్లల శీకాకాయ, బ్రహ్మి కలిపి మిక్సీలో వేసి ముద్దగా చేసి, వెంట్రుకలు మాస్క్ వేయాలి. ఆరిన తర్వాత కడిగేసుకోవాలి.

### పాదాల పగుళ్లు:

అరటిపండు గుజ్జును పగుళ్లకు పట్టించి 10 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. రాత్రి పడుకునేముందు



పాదాలకు వంటనూనె పట్టించి, సాక్స్ వేసుకోవాలి.

దగ్గు, జలుబు: నీళ్లలో జింజర్ రూట్ నానబెట్టి తాగాలి. ఆహారంలో అల్లం ఎక్కువగా వాడాలి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు తగ్గడం కోసం పాలలో పసుపు కలుపుకుని రాత్రి పడుకునే ముందు తాగాలి.

### కాళ్లవాపు:

గ్లాసు నీళ్లలో ధనియాలు కలిపి నీళ్లు సగం అయ్యేవరకూ మరిగించాలి. ఇలా వాపు తగ్గేవరకూ ఆ నీళ్లను ప్రతిరోజూ తాగుతూ ఉండాలి. కాళ్లను నువ్వుల నూనెతో మర్దన చేస్తూ ఉండాలి.

## ఛాతీలో మంట వేధిస్తుందా? అయితే ఇలా చేయండి!

ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే....

### మార్జారియాసనం

వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

### ఈ ఆసనం ఎలా వేయాలంటే.....

చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.

ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.

ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.

ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.

ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

### అధోముఖశవాసనం

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే....

చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.

ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.

చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.

ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో



చెవులు చేతులను తాకాలి.

ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.

### బాలాసనం

ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది. ఫలితంగా అసిడిటీ తగ్గుతుంది. ఈ ఆసనం వేసినప్పుడు జీర్ణసంబంధ అవయవాలకు మర్దన జరిగి, బలపడతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే....

మెకాళ్ల మీద, రెండు పాదాల బొటనవేళ్లు ఒకదానికొకటి తగిలేలా కాళ్లను వెనక్కి వాల్చి కూర్చోవాలి.

నడుము పైభాగాన్ని ముందుకు వంచి, పడుకోవాలి.

చేతులు రెండూ ముందుకు చాపి, మోకాళ్లకు సమాంతరంగా నేల మీద ఆనించాలి.

భుజాలు రెండూ కిందకు వాల్చాలి.

ఈ భంగిమలో 30 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా పైకి లేవాలి.

## ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం పొందవచ్చు!

**వేసవి వెతలకు ఆయుర్వేదంలో, హోమియో చికిత్సా విధానాలు కొన్ని చిట్కాలను సూచిస్తున్నాయి. అవేంటంటే...**

పిత్త వేడికి సంబంధించినది కాబట్టి శరీర స్వభావం పిత్త అయినా, కాకపోయినా, వేసవిలో కొన్ని లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. పూర్వం లేని చిరాకు, విసుగు కనిపిస్తే మీలో పిత్త దోషం పెరుతున్నట్టు అర్థం. ఈ లక్షణాలు మానసికమైనవైతే, అలసట, జుట్టు పొడిబారడం, పొట్టలో పుండ్లు, ఛాతీలో మంట లాంటి శారీరక లక్షణాలూ కనిపిస్తాయి. ఇవన్నీ శరీరంలో వేడి పెరిగింది అనడానికి సూచనలు. దీనికి విరుగుడు శరీరాన్ని చల్లబరిచే ఆహారం తీసుకోవడమే! ఇందుకోసం....

శీతలపానీయాలు కూడదు: చల్లదనం వేడికి విరుగుడు అనుకుంటాం. కానీ ఆహారం విషయంలో ఈ సూత్రం వర్తించదు. చల్లని శీతలపానీయాల వల్ల జీర్ణాగ్ని హెచ్చుమీరి అజీర్తి కలుగజేస్తుంది. కాబట్టి చల్లని నీరు, శీతలపానీయాలు తీసుకోకూడదు. బదులుగా గది ఉష్ణోగ్రతకు దగ్గరగా ఉన్న తాజా నీరు తాగాలి.

చల్లదనాన్నిచ్చే ఫలాలు, కూరగాయలు: పుచ్చ, ద్రాక్ష, దోస లాంటి పళ్లు శరీరాన్ని చల్లబరుస్తాయి. అలాగే పాలు, వెన్న, నెయ్యి కూడా శరీర వేడిని తగ్గిస్తాయి. దోసకాయ, బ్రొకొలి, కాలీఫ్లవర్ మొదలైన కూరగాయలు కూడా శరీర వేడిని విరుస్తాయి. వీటితోపాటు నీరు ఎక్కువగా ఉండే బీరకాయలు, పొట్లకాయలు కూడా తింటూ ఉండాలి.

ఎండ వేడిమి వల్ల తలనొప్పి, ఒళ్లు నొప్పులు తలెత్తుతాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే హోమియో చిట్కాలను అనుసరిస్తే ఎండదెబ్బకు గురవకుండా ఉంటాం! అవేంటంటే...

బెల్లడోనా: వేడిమి కారణంగా ముఖం నుంచి వేడి ఆవిర్లు వెలువడినా, కనుగుడ్లు తేలిపోతూ, విపరీతమైన తలపోటు ఉన్నా, స్వేదం లేకున్నా ఉక్కపోతగా తోచినా బెల్లడోనా తీసుకోవాలి.

బ్రయోనియా: ఎండలో ఉన్నంతసేపు ఎలాంటి తలనొప్పి లక్షణం కనిపించకపోయినా, సాయంత్రానికి లేదా మరునాటికి మొదలైతే బ్రయోనియా



మందు తీసుకోవాలి.

ఫెర్రమ్ ఫాస్: ఈ ఐరన్ సెల్ సాల్ట్, కణతల దగ్గర తలెత్తే నొప్పికి చక్కని విరుగుడు.

పల్సటిల్లా: కత్తితో పొడిచినట్టు తల మొత్తం బాధిస్తున్నప్పుడు పల్సటిల్లా వాడాలి.

క్యాంథారిస్: ఎండకు కమిలిన చర్మం కోసం ఒకటి లేదా రెండు మోతాదుల క్యాంథారిన్ వాడాలి.

అర్టికా యురెన్స్: చమటపొక్కుల వల్ల కలిగే నొప్పి, మంటల నుంచి ఉపశమనం కోసం ఈ మందును ఆ ప్రదేశాల్లో వాడవచ్చు.

## ఈ 5 ఆహారాలు తప్పనిసరిగా తినండి.. కొల్లాజెన్ పెరిగి యవ్వనంగా కనిపిస్తారు..!

అందంగా కనిపించడం కోసం చాలామంది బోలెడు బ్యూటీ ఉత్పత్తులు ఉపయోగిస్తారు. అయితే ఇవన్నీ తాత్కాలిక అందాన్ని ఇస్తాయి. కానీ ఎక్కువకాలం పాటూ అందంగా కనిపించాలంటే ఆహారంతో మ్యాజిక్ చేయాలి. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అందంగా కనిపించవచ్చు. ముఖ్యంగా చర్మం యవ్వనంగా, ముడతలు లేకుండా కనిపించాలంటే కొల్లాజెన్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సాధారణంగా 30 సంవత్సరాల తరువాత ప్రతి ఒక్కరి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి మందగిస్తుంది. దీని వల్లే 30ఏళ్ల తరువాత చాలామంది తొందరగా వయసు పైనబడినట్టు కనిపిస్తుంటారు. కానీ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించే ఆహారాలు తీసుకుంటే వయసు పెరిగినా యవ్వనంగా కనిపించవచ్చు.

### కొల్లాజెన్ ఆహారాలు..

కొల్లాజెన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకుంటే చర్మం మెరుస్తూ యవ్వనంగా ఉంటుంది. దీనికోసం ఆహారంలో చికెన్, చేపలు, బీన్స్, పాలు, పాల ఉత్పత్తులు సమృద్ధిగా తీసుకోవాలి. ఇవి మాత్రమే కాకుండా సిట్రస్ పండ్లు కూడా కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. సిట్రస్ పండ్లు కూడా రెగ్యులర్ గా తీసుకుంటూ ఉండాలి.

బెర్రీ జాతికి చెందిన పండ్లు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి. బెర్రీలలో విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బ్లూబెర్రీస్, రాస్బెర్రీస్, బ్లాక్బెర్రీస్, స్ట్రాబెర్రీస్ **మొదలైనవి తినవచ్చు.**

వెల్లుల్లిని చాలామంది రుచి, సువాసన కోసం వాడితే మరికొంతమంది ఆరోగ్య ప్రయోజనాల కోసం వాడతారు. అయితే వెల్లుల్లిని ఆహారంలో తీసుకుంటూ ఉంటే యవ్వనంగా ఉండవచ్చుట. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.




జీడిపప్పును వివిధ రకాల వంటకాలలో ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని స్నాక్స్ గా కూడా తినవచ్చు. జీడిపప్పులో జింక్, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ స్థాయిలు పెంచడంలో సహాయపడతాయి.

ఆకుకూరలలో విటమిన్-సి, కెరోటినాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫోలేట్ పుష్కంలగా ఉంటాయి. కొల్లాజెన్ ను దెబ్బతీసే సూర్యకిరణాల నుండి చర్మాన్ని రక్షించడంలో కూడా ఆకుకూరలో ఉండే పోషకాలు సహాయపడతాయి. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి.

**నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)**

## ఆపదలో అదుకున్న కానిస్టేబుల్ పరకాల చలపతి

### కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసిన చాతల్ల సదానందం

హనుమకొండ, నేటిధాత్రి:

రెండవ శనివారం రోజున తల్లితండ్రుల సందర్శన రోజు కాబట్టి పెంబర్తి గ్రామవాసి చాతర్ల సదానందం తమ పాపని కలవడం కోసమని గౌలిదొడ్డి గురుకులానికి రంగారెడ్డి జిల్లాకు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో కాజీపేట నుండి పెంబర్తి కి మోటార్ వెహికల్ పై రాత్రి 12-30 గంటలకు చతల్ల సదానందం అనే వ్యక్తి తన భార్య కూతురుతో వచ్చే క్రమంలో వడ్డేపల్లి చెరువు కట్ట శివాలయం వద్దకు రాగానే బైకు ఒక్కసారిగా ఆగిపోవడంతో అది గమనించిన కాజీపేట పోలీస్ కానిస్టేబుల్ పరకాల చలపతి కాజీపేట నుండి కెయుసి వైపు వెళ్లే క్రమంలో వారిని చూసి అడిగి తెలుసుకొని తన దగ్గర ఉన్న బైకు వాళ్లకి ఇచ్చేసి వారిని క్షేమంగా ఇంటికి తరలించడం జరిగింది.



సహాయసహకారాలు అందించిన చలపతి కి తమ కుటుంబ సభ్యులు కృతజ్ఞత తెలియజేసి సన్మానించడం జరిగింది.

# ఆగమ్యగోచరంగా గురుకులాలు



హైదరాబాద్,నేటిధాత్రి:

**గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నం..**

ఇక గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం.

ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల వివరాలను మీకు లేఖ ద్వారా తెలియజేస్తున్నాం. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

1. ఈ విద్యా సంవత్సరంలోనే దాదాపు 1900 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యను చేరువచేయండి.
2. పదోన్నతులు పొందిన కారణంగా ఏర్పడిన ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించి విద్యా బోధన జరిగేలా చూడాలి.
3. పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించింది. తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలి.
4. సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అటకెక్కించారు. వెంటనే పునర్ ప్రారంభించి, స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించేలా చూడాలి.
5. మార్చి నుంచి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలి. గొడ్డుకారంతో పిల్లలు అన్నం తినే దుస్థిని మార్చండి.
6. ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టళల్లో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి.
7. పది నెలలుగా పెండింగ్ లో ఉన్న వసతి గృహాల అద్దెలు చెల్లించాలి. వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.
8. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులకు రావాల్సిన రూ. 62 ( కాస్మోటిక్ రూ.50, హెయిర్ కటింగ్ రూ.12) ఇప్పటి వరకు అందలేదు.
9. కాలేజీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి నెల అందాల్సిన రూ. 500 పాకెట్ మనీ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే చెల్లించాలి.
10. పాఠశాల వసతి గృహాల్లో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, జూన్, జులై, ఆగస్టు నెలల డైట్ చార్జీలు పెండింగ్ లో ఉండగా, కళాశాల వసతి గృహాలకు సంబంధించి గత 7 నెలల నుంచి పెండింగ్ లో ఉన్నాయి.
11. వార్డెన్లు అప్పులు తెచ్చి, బంగారాన్ని కుదువ పెట్టి విద్యార్థులకు భోజనాలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పెండింగ్ డైట్ చార్జీలను చెల్లించాలి. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు మార్కెట్ రేటుగా అనుగుణంగా పెంచాలి.
12. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాలుగు జతల స్కూల్ యూనిఫార్మ్ ఇప్పటి వరకు అందలేదు. వెంటనే అందించాలి.
13. వసతి గృహాల్లోని కిటికీలకు దోమలు రాకుండా ఉండేందుకు జాలీలు ఏర్పాటు చేయాలి. చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేసేందుకు గాను సోలార్ పలకల గీజర్లు ఏర్పాటు చేయాలి.
14. వసతి గృహాల నిర్వహణకు ప్రతి నెల ఇచ్చే పదివేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి.
15. బీసీ వసతి గృహాలలో నేటి వరకు బెడ్ షీట్స్, కార్పెట్స్ సరఫరా జరుగలేదు. స్కూల్ బ్యాగ్స్, స్వెటర్లు, మంకీ క్యాప్స్, రగ్గులు, రెండు రకాల బూట్లు ఇప్పటి వరకు అందించలేదు. వెంటనే అందించాలని కోరుతున్నాం.

# గణేష్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్,నేటిధాత్రి:

గణేష్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరపున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణెళిష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. మొబైల్ క్రేన్లు కూడా ఉన్నాయన్నారు. అవసరమైన ప్రాంతాలకు తరలించడానికి ప్రత్యేక అధికారులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంగళవారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు



నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఈరోజు ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మహాగణపతి వద్దకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. సోమవారం బడా గణెళిష్ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణెళిష్ వద్దకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెను తిరిగారు. మరోవైపు ట్యాంగ్‌బండ్ వద్ద గణెళిష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. హుస్సేన్ సాగర్ చుట్టూ భారీగా క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్ చుట్టూ మెత్తంగా 31 క్రేన్లు ఏర్పాటు అయ్యాయి. క్రేన్ నంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది.

# మహానిమజ్జనానికి జిహెచ్ఎంసి ఏర్పాట్లు

హైదరాబాద్,నేటిధాత్రి:

మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ తరపున ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. గణెళిష్ నిమజ్జనం నేపథ్యంలో బల్దియా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రోడ్లపై చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. మొత్తం 15 వేల మంది జీహెచ్ఎంసీ సిబ్బంది నిమజ్జనంలో పాల్గొంటున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 465 క్రేన్స్, హుస్సేన్ సాగర్లో 38 క్రేన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జీహెచ్ఎంసీ నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసిందన్నారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి అసలైన పని ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 160 గణెళిష్ టీమ్స్ పనిచేయనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిమజ్జనానికి 10 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు అయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన



కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. నిమజ్జనం మరుసటి రోజు అదనంగా మరో 500 మంది సిబ్బంది పాల్గొననున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 73 వినాయక పాండ్స్, పెద్ద చెరువులలో నిమజ్జనానికి ఏర్పాటు చేశారు. అలాగే మూడు రోజులపాటు జీహెచ్ఎంసీ సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

మంగళవారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని.. ఇప్పటికే పనులు జరుగుతున్నాయన్నారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు.

# తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్

**▶▶ తెలంగాణతో రాజీవ్‌కు ఏం సంబంధం ▶▶ విగ్రహం ఏర్పాటుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల**

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణకు సంబంధం లేని దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం ఎదుట పెట్టడం సిగ్గుమాలిన చర్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహాన్నిపెట్టడం అంటే తెలంగాణ తల్లిని అవమానించడమేనని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ బాసులకు ప్రసన్నం చేసుకోవడానికి.. తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టారని ఆరోపించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడే సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని భావించారని అన్నారు. 2023 జూన్‌లో అందుకు సంబంధించిన ప్రణాళికలను సైతం సిద్ధం చేశారని గుర్తుచేశారు. సచివాలయానికి, అమరజ్యోతి మధ్య అనుసంధానంగా ఉండేలా కేసీఆర్ చేశారని చెప్పారు. కానీ రేవంత్ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. డైవర్ట్ పాలిటిక్స్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి పనులు చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేశారు. రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి గౌరవం పెంచేలా తమ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.



అమరజ్యోతి కట్టి ఏడాది దాటినా రేవంత్ దాన్ని ఇంకా అందుబాటులోకి తీసుకు రావడం లేదని అన్నారు. కేసీఆర్ కట్టిన సచివాలయంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ మంత్రులు కూర్చుంటున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో రివ్యూలు చేస్తున్నారని అన్నారు. కానీ కేసీఆర్ కట్టారన్న కారణంతో అమరజ్యోతిని సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ అమరులను అగౌరవ పరచవద్దని వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి ఏడాది అవుతున్న ఇంకా లోపలకు సందర్శకులను ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. కేసీఆర్ కట్టినందుకే అనుమతించడం లేదా అని అడిగారు. కేసీఆర్ ఆనవాళ్లు ఎవరు చెరిపేయలేరని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ట్యాంక్‌బండ్ పరిసరాల్లో నిమజ్జన జోష్

**అత్యవసర వైద్యం కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు**

హైదరాబాద్,నేటిధాత్రి:

జంటనగరాల్లో గణెళిశ్ నిమజ్జన జోష్ కనిపిస్తోంది. నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది. లంబోదరుడి నిమజ్జనం సందర్భంగా జంటనగరాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యవసర వైద్య చికిత్స అవసరమున్నవారికి అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ.. అధికారులను ఆదేశించారు. అందుకుతగ్గట్లు వైద్య, ఆరోగ్య శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సచివాలయంలో ఆయన మాట్లాడుతూ.. 'నిమజ్జనం జరిగే ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలి. అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్యాన్ని అందించేందుకు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉండాలి' అని దామోదర సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో గణెళిష్ నిమజ్జనం



జరుగుతున్న ప్రాంతాలలో ముందస్తుగా 30 చోట్ల హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్‌కు లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు, పర్యాటకులకు అత్యవసర పరిస్థితులలో వైద్య సేవలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అందుకు తగ్గట్లు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచారు. వైద్య అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి చేరుకునే వారికి సత్వర వైద్యాన్ని అందించేందుకు సమాయత్తం అయ్యారు.

# మీ ఫామ్‌హౌజుల్లో జిల్లేళ్లు మొలిపిస్తా



హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టుకోబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ,

ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాడిదలకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అని దుయ్యబట్టారు. మీ ఫామ్ హౌజ్‌లలో జిలలెళ్లు మొలిపిస్తానని చురకలు అంటించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెబుతున్నా.. వెయ్యి ఎకరాల్లో తండ్రి ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడు.. కొడుకు వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడని అన్నారు. సొంత విగ్రహం పెట్టుకునేందుకు సెక్రటేరియట్ ముందు స్థలాన్ని పెట్టుకున్నాడు అని తెలిపారు. 'ఎవడొస్తాడో రండిరా.. టైమ్ చెప్పండి.. ఎవడు వస్తాడో చూస్తా.. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము? సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము..' అని అన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌కు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్మెంట్ జరుగుతుంది.. అర్థం కావడానికి కొంత సమయం పడుతుందని విమర్శించారు. కాలకేయ ముఠా గ్రామాల మీద పడుతుంది.. కొంతమంది మిడతల దండును మన ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నరు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మిడతల దండును తరిమికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్య్రం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్య్రం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యతా తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?'అని అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా?గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా?గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు?'అని సీఎం ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ,దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆగస్ట్ 20న రాజీవ్‌గాంధీ జయంతి రోజున సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో విగ్రహాన్ని ఆవిష్కరింప జేయాలని ప్రభుత్వం భావించింది. కానీ.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత ప్రభుత్వం భావించింది. అయితే, తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సింది సెక్రటేరియెట్ బయట కాదని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. సచివాలయం లోపల ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఇటీవలి భూమి పూజ కూడా చేశారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఒకవైపు దేశానికి ప్రధానులుగా పనిచేసిన ఇందిరా గాంధీ, పీవీ విగ్రహాలు వరుసగా ఉండటంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అటు అమరవీరుల చిహ్నం, సెక్రటేరియెట్ మధ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు



హైదరాబాద్,నేటిధాత్రి:

రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరోసారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

# మాయమాటలతో ఎంతకాలమీ దోబూచులాట

**▶▶ తెలంగాణ చరిత్రను నేటి తరానికి తెలియచేయాలి**

**▶▶ విమోచనను ఏటా నిర్వహించుకోవాలి: బిజెపి**

హైదరాబాద్,నేటిధాత్రి:

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి నేత రామచంద్రారవు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు.

ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నాయనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకలు తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999